# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 4, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలి



16లో.. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



# కష్టాల కడలిలో సామాన్యుడు

- రైతుబంధు రాక, గిట్టుబాటు ధర లేక, అకాల వర్షాలతో రైతులు ఆగమాగం
- హైడ్రా భయంతో రియల్ ఎస్టేట్ ఢమాల్
- సరైన వ్యాపారాలు లేక వ్యాపారస్తులు పరేషాన్

**వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త:** ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్ప సామాన్య మానవు లైన రైతులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లుగా, వ్యాపారస్తులు,కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత గత పది సంవత్సరాలుగా వ్యవసాయాన్ని స్థిరీకరించి రైతులను బలోపేతం చేసే దిశగా చేపట్టిన పలు నిర్ణయాల వల్ల ప్రధానంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా నేరుగా పంట పెట్టుబడి కోసం రైతుల అకౌంట్లలో వేసే నగదు బదిలీ రైతు బంధు పథకం సత్ఫలితాలు ఇవ్వడంతో.. సంవత్సరానికి రెండు పర్యాయాలు వేసిన పంట పెట్టుబడితో కొనుగోలు శక్తి పెరిగి రైతులతో పాటు ఇతర రంగాలు కూడా అభివృద్ధిలో కొనసాగేవి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో రైతుబంధు ద్వారా కెసిఆర్ ప్రభుత్వం ఎకరానికి 10000 మాత్రమే..



2 లో..

## అజంజాహి మిల్లు భూముల కబ్జాపై మావోయిస్టు పార్టీ కన్నెర్ర

- తప్పుడు పత్రాలతో కార్మికులను మోసం చేసిన ఓం నమఃశివాయ, గొట్టేముక్కుల నరేందర్ లపై ఫైర్
- వస్త్ర పరిశ్రమకు చెందిన భూములపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి
- సోమవారం లేఖ విడుదల చేసిన మావోయిస్టు పార్టీ

**వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త:** వరంగల్ లోని ఎంతో విలువైన అజం జాహి మిల్లు భూములపై రాష్ట్ర మావోయిస్టు పార్టీ దృష్టి సారించి సోమవారం ఒక లేఖ విడుదల చేయడం వరంగల్ లో కలకలం రేపింది. ఆ లేఖతో భూమిని కబ్జా చేసిన వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది అజంజాహి మిల్లు భూముల కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారని, న్యాయబద్దంగా ఆ భూమి కార్మికులకే చెందాలని మావోయిస్టు పార్టీ స్పష్టం చేసింది. ఈ మేరకు జయశంకర్, మహబూబాబాద్, వరంగల్ 2, పెద్దపల్లి ..


భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)

16లో..



2 లో..

## పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన చిట్‌ఫండ్స్

- యథేచ్ఛగా చిట్‌ఫండ్ వ్యాపారుల దందా
- చిట్టీ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న యజమానులు
- కొన్ని కంపెనీలు కంపెనీ పేరు మీదనే చిట్టీలు రాసుకుంటున్న వైనం
- చిట్‌ఫండ్స్ యాజమాన్యానికి సహకరిస్తున్న ఖాకీలు

**మహబూబాబాద్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** జిల్లాలో చిట్‌ఫండ్స్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో వీదికొక ఒక చిట్‌ఫండ్ కంపెనీ ఓపెన్ చేసి చిట్టి సబ్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చిట్టి వేసేటప్పుడు కంపెనీ వారు సభ్యుని ఇంటికి పలుమార్లు తిరిగి చిట్టిలో చేర్చుకుంటున్నారు. చిట్టి సభ్యులు తమ అవసరాలైన పిల్లల చదువుల కొరకు, పిల్లల పెళ్లిళ్ల కొరకు, స్థలం కొనుగోలు తదితర అవసరాల నిమిత్తం చిట్టివేస్తారు.



## గిరిజన ప్రాంత అభివృద్ధికి సీతక్క కట్టుబడి ఉంది..

- ప్రతి మండలానికి కొమరం భీమ్ విగ్రహం పెట్టిస్తాం..
- షెడ్యూల్ ప్రాంతాన్ని కాపాడాలని ఆదివాసీ సంఘాల పిలుపు..
- నీళ్లు,నిధులు,నియామకాల పరాయికరణ పై ఆదివాసీల ఆందోళన..
- ఆదివాసీ సంపదను తరలిస్తే అడ్డుకుంటామని స్పష్టికరణ..
- ఆదివాసీ చట్టాలను అమలు చేయని పాలక ప్రభుత్వాలను బొంద పెడతాం..
- జల్ జంగిల్ జమిన్ హమారా హై అంటూ కదం తొక్కిన ఆదివాసీలు..
- ర్యాలీ, కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న సూర్య,నాగజ్యోతి..

**ములుగు జిల్లా క్రైమ్,ప్రభాత వార్త:** ఆదివాసీల ఆరాధ్య దైవం గోండు బెబ్బులి కుమురం భీమ్ విగ్రహ ఆవిష్కరణ దనసరి సూర్య, బడే నాగజ్యోతి చేతుల మీదగా ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలంలో సోమవారం జరిగింది.తుడుందెబ్బ ఆధ్వర్యంలో కుమురం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ర్యాలీగా బయలుదేరి విగ్రహం దగ్గరకు రావడం జరిగింది. మంత్రి సీతక్క తనయుడు దనసరి సూర్య, బడే నాగజ్యోతి విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం దనసరి సూర్య మాట్లాడుతూ కుమురం భీమ్ విగ్రహం పెట్టడం చారిత్రక అవసరం అన్నారు. కుమురం భీమ్ ఆశయాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

2లో..

# కష్టాల కడలిలో సామాన్యుడు

మొదటిపేజీ తరువాయి

ఇస్తున్నారని మమ్మల్ని గెలిపిస్తే ఎకరానికి రూ,15000 రైతు భరోసా ఇస్తామని ప్రచారం చేసి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారి మాత్రమే గత ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు రూ,5000 మాత్రమే రైతుల ఖాతాల్లో వేసింది కానీ ఇంతవరకు ఇంతవరకు ప్రస్తుత యాసంగి సీజన్ కలుపుకొని మొత్తం మూడు సీజన్లకు కూడా రైతు ఖాతాల్లో రైతు భరోసా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఎరువుల ధరలు పెరగడం, పండిన పంటకు కూడా గిట్టుబాటు ధర లేకపోవడం మరోవైపు అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో ఇక్కట్లు పడుతున్నారు. 70 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఈ తరుణంలో రైతులు బాగుంటేనే మిగతా రంగాలు కూడా అభివృద్ధి పథంలో నడుస్తాయి. రైతుల చేతుల్లో డబ్బులు లేకపోవడంతో నగదు చలామణి కాకపోవడంతో మిగతా రంగాలైన రియల్ ఎస్టేట్, వస్త్ర వాణిజ్య, వ్యాపార రంగాలు కూడా తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి

### వరంగల్ ను తాకిన హైడ్రా సెగ..

హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా రూపుదిద్దుకుంటున్న వరంగల్ నగరం వ్యవసాయం తర్వాత రెండవ అతిపెద్ద ఆదాయ వనరులు ఉన్న రంగం రియల్ ఎస్టేట్ కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాదులో ప్రవేశపెట్టిన హైడ్రా సెగ వరంగల్ నగరాన్ని కూడా తాకింది. హైడ్రా భయంతో వరంగల్ నగరం తో పాటు చుట్టుపక్కల ప్రాంతంలో గత ఎన్నికల ముందు రియల్ ఎస్టేట్ రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగేది... అనేకమంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు రియల్ ఎస్టేట్ ఏజెంట్లుగా పని చేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకునేవారు. గత సంవత్సర కాలంగా హైడ్రా భయంతో వరంగల్ నగరం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైంది.. వ్యవసాయ భూముల రేట్లు కూడా భారీగా పడిపోయాయి అనేకమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి ప్లాట్లు వ్యవసాయ భూములను అగ్రిమెంట్ చేసుకున్నారు. ప్రస్తుతం వారు పెట్టిన ధర కన్నా తక్కువ ధర ఉండడంతో వారు అగ్రిమెంట్ చేసుకున్న ప్లాట్లు అమ్మ లేక బయట అప్పులు తెచ్చి వాటికి వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించింది. రియల్ ఎస్టేట్ రంగం దెబ్బ తినడంతో క్రయవిక్రయాలు లేక రిజిస్ట్రేషన్ రంగంలో పనిచేస్తున్న ఏజెంట్లు కూడా సంక్షేమలో ఉన్నారు. పెట్టిన పెట్టుబడి రాక పెట్టుబడి పెట్టి అగ్రిమెంటు చేసుకున్న ప్లాట్లు, వ్యవసాయ భూములు అమ్ముడు పోకపోవడం తో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతూ కొందరు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించింది. క్రయవిక్రయాలు లేకపోవడంతో రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ ఉన్న రిజిస్ట్రేషన్ ఏజెంట్లు కూడా తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో

ఎక్సైజ్ తర్వాత రాష్ట్ర ఖజానాకు రావలసిన అతిపెద్ద ఆదాయం రిజిస్ట్రేషన్ ఆదాయం కూడా పడిపోవడంతో రాష్ట్ర ఖజానా కూడా ఖాళీ అవుతుంది.

### .. వ్యాపారాలు కూడా అంతంతమాత్రమే

ఇక వ్యవసాయం, రియల్ ఎస్టేట్ తర్వాత సామాన్య మానవుడు జీవించేది వస్త్ర, వాణిజ్య వ్యాపారం మీదనే ముఖ్యంగా ప్రధానంగా అతిపెద్ద వ్యాపారాలైన వస్త్ర రంగం, చిట్ ఫండ్స్ రంగం, ఎక్సైజ్, మరి ఇతర రంగాలు కూడా నగదు చలామణి కాకపోవడంతో సరైన వ్యాపారాలు లేక ఆర్థిక నష్టాల్లో కూరుకు పోతున్నారు.

### జూకంటి శ్రీనివాస్: రైతు



నాకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది గత సంవత్సరం వరకు ఏడాదికి రెండు పంటలకు ఎకరానికి 10000 రూపాయల రైతుబంధు వచ్చేది దాంతో పంట పెట్టుబడి ఉపయోగపడటమే కాకుండా ఇతర ఖర్చులకు కూడా అధిక ఉపయోగపడేది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎకరానికి 15 రైతు భరోసా ఇస్తామంటే నిజమే అనుకున్నాం.. కానీ అధికారంలోకి వచ్చే సంవత్సర కాలం పూర్తయిన ఇంతవరకు రైతు భరోసా వేయకపోవడంతో గత వానకాలం పంటతోపాటు యాసంగి పంట పెట్టుబడికి చాలా ఇబ్బందులు పడి పంట వేశాం. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు భరోసా అందరికీ వేయాలని విజ్ఞప్తి.

### జంగం యాదగిరి
### రియల్ ఎస్టేట్ ఏజెంట్



నేను రియల్ ఎస్టేట్ వ్యాపారం మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాను. గత అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా నెలకు కనీసం 50 వేల వరకు సంపాదించేది... కానీ గత సంవత్సర కాలంగా రెండు నెలలకు ఒక ప్లాట్ కూడా అమ్మలేకపోతున్నాను. హైడ్రా భయం వల్ల చాలామంది ప్లాట్లు గాని ఇండ్లు గాని ఎవరు కొనడం లేదు... ప్రభుత్వం ఇప్పటికైనా వరంగల్ లో కూడా హైడ్రా పై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి...

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న..

# చీట్‌ఫండ్స్

మొదటిపేజీ తరువాయి

సభ్యులు తమ అవసరాల కోసం చిట్టి పాడిన అనంతరం అతనికి డబ్బులు ఇవ్వకుండా నానా కొర్రీలు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఏదో ఒక శుభకార్యం కోసమని చిట్టి తీసుకుంటే ఆ కార్యక్రమం పూర్తి అయిపోయిన తర్వాత కూడా డబ్బులు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టిలో చేర్చుకునేప్పుడు ఒక మాట చేరిన తర్వాత మరొక మాట మాట్లాడుతున్నారని పలువురు సభ్యులు ఆరోపిస్తున్నారు. కొన్ని చిట్‌ఫండ్‌లు చిట్టి సభ్యులకు పాటపాడకుండా తమ చిట్‌ఫండ్ నుండి ఒకర్ని పాట పాడించి అవి కంపెనీకి రాసుకుంటున్నారు. అదే చిట్టి సభ్యుడు పాడితే వెంటనే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని కంపెనీ పేరు అయితే చిట్టి పూర్తి అయిన తర్వాత చూడొచ్చు అనే దురుద్దేశ్యంతో చిట్టికంపెనీ యజమానులు కొంతమంది చిట్టి సభ్యులను మోసం చేస్తున్నారు. చిట్టి ఎత్తుకున్న సభ్యుడు జామీను పెట్టిన తర్వాత వారం పది రోజుల్లో ఇవ్వాల్సిన నిబంధన ఉండగా ఆ నిబంధనను తుంగలో తొక్కి మాకు డబ్బులు అందలేదని వచ్చాక ఇస్తామని కుంటిసాకులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని పలువురు సభ్యులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అయితే కొన్ని చిట్‌ఫండ్ కంపెనీల యజమానులు తమ సొంత ప్రయోజనాల కోసం వచ్చిన డబ్బులను తమ జల్సాలకు వాడుకొని సభ్యులకు సరైన సమయంలో డబ్బులు ఇవ్వకుండా తాము ఆడిందే ఆట పాడిందే పాట అన్నరీతిలో వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. కొన్ని చిట్‌ఫండ్‌లు చిట్టీ సభ్యులు పాట పాడి నెలలు గడిచినా వారికి డబ్బులు ఇవ్వకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విచారణ చేపట్టి చిట్టీ పాట పాడిన సభ్యులకు సరైన సమయంలో డబ్బులు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

### -చిట్‌ఫండ్ యాజమాన్యానికి సహకరిస్తున్న ఖాకీలు:

జిల్లాలో యథేచ్ఛగా పెరిగిన చిట్‌ఫండ్స్ సంస్థల మోసాలను కప్పిపుచ్చడంలో పూర్తిస్థాయిలో ఖాకీల సహకారం లభిస్తుందని విశ్వసనీయ సమాచారం. మహబూబాబాద్ జిల్లాలో చిట్‌ఫండ్స్‌లో చిట్టీలు వేసిన వారు ఎత్తుకున్న దాదాపు సంవత్సరం దాటినా ఇవ్వకపోవడంతో సదరు చిట్టీలు వేసుకున్న వారు న్యాయం కోరకు పోలీస్‌ల వద్దకు వెళ్లగా వారు చిట్‌ఫండ్ యాజమాన్యానికి సహకరిస్తూ చిట్టీలుకట్టే సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు సమాచారం. దీంతో వారు చేసేదేమీ లేక తమకు పోలీస్ స్టేషన్‌లో కూడా న్యాయం జరుగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టీ యాజమాన్యాలకు సహకరించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి సీతక్క కట్టుబడి ఉంది..

మొదటిపేజీ తరువాయి

మంత్రి సీతక్క సాయుధ బాట పట్టి ఆదివాసీల పక్షాన పోరాటం చేసినట్టు గుర్తు చేశారు. తన తండ్రి కుంజ రాము పోరుబాటలోనే ప్రాణాలు విడిసినట్టు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాజకీయాల్లో చేరినట్టు వివరించారు. గిరిజన ప్రాంత అభివృద్ధి సాధనకు మంత్రి దనసరి అనసూయ కట్టుబడి ఉన్నారని సభా ముఖంగా ప్రకటించారు. గిరిజన ప్రాంత మండలాల్లో కుమురం భీమ్ విగ్రహాలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. పాలక ప్రభుత్వాలు ఆదివాసీల గొంతు కోస్తున్నారని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు. దేవదూల, తుపాకులగూడెం ప్రాజెక్టు కట్టి గోదావరి జలాలను దొంగతనం చేస్తున్నారని మండిపడ్డారు.13లక్షల ఎకరాలకు ఈ రెండు ప్రాజెక్ట్ ల నుండి సాగు నీళ్ళు వేల కిలోమీటర్లు తరలిస్తూ ఉన్నారని పేర్కొన్నారు. పక్కనే ఉన్న ఆదివాసీ రైతులకు చుక్క నీరు ఇవ్వక పోవడం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సొమ్ముకొడిది సోకు ఇంకొక్కడిది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దేశ మూలవాసులు అయిన ఆదివాసీల పైన యుద్ధం ప్రకటించాయని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అన్నారు.77 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఆదివాసీల యుద్ధం మిగిలే ఉందన్నారు.50 లక్షల 65 వేల కోట్ల దేశ బడ్జెట్ ఆదివాసీల సొమ్మే అని తెలిపారు. నీళ్ళు, నిధులు, నియామకాలు మైదాన ప్రాంతానికి తరలి వెళ్తున్నాయన్నారు.ఆదివాసీ భూభాగాన్ని కాపాడుకోవల్సిన ఆవశ్యకత ఉన్నట్లు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ ఖనిజ సంపద పైన కన్నేసింది. ప్రజాస్వామిక వాదులు, మేధావులు, పర్యావరణ వేతలు ఆదివాసీల పక్షాన నిలబడాలని కోరినారు.ఆదివాసీలను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలను బొంద బెట్టాలని ఏఎస్పీ జాతీయ నాయకులు ఉయిక శంకర్ ఆదివాసీలను కోరినారు.ఆదివాసీ చట్టాలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నట్టు ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. జోడే ఘాట్ కేంద్రంగా మొదలైన కొమురం భీమ్ పోరాటం ఈరోజు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆదివాసీలకు ఆదర్శం అని ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి అన్నారు. కొమరం భీమ్ ఆశయాలను కొనసాగించాలన్నారు.





# రాష్ట్రానికి బడ్జెట్ కెటాయింపులో విఫలమైన కేంద్రమంత్రులు

గార్ల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కెటాయింపుకు కృషి చేయడంలో పూర్తిగా విఫలమని అందుకు కేంద్రమంత్రులు రాజీనామా చేయాలని కాంగ్రెస్ మండల అద్యక్షులు ధనియాకుల రామారావు డిమాండ్ చేశారు. టిపిసిసి ఇచ్చిన పిలుపు, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు రాష్ట్రానికి నిధులు కెటాంపులో కేంద్రప్రభుత్వం వివక్షత చూపడాన్ని నిరసిస్తు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలోని ప్రజల ఓట్లతో గెలిచి పార్లమెంటుకు చేరిన రాష్ట్ర ఎంపిలు స్వరాష్ట్రానికి అభివృద్ధిలో తోడ్పాటుకు కృషి చేయకపోవడం తల్లిపాలు తాగి తల్లిరొమ్మును గుద్దిన చందంగా ఉందని విమర్శించారు. ఈకార్యక్రమంలో పార్టి మండల వర్కింగ్ ప్రసిడెంట్ మండా రాముగౌడ్, మార్కెట్ కమిటి మాజీచైరర్మన్ భూక్య నాగేశ్వరావు, ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్, గంగావత్ రాంసింగ్, గుగులోత్ శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరక్టర్ అశోక్, చిలకబాబు, సాయన్న, హథీరాంనాయక్, మాన్‌సింగ్, భద్రాజి, విఠల్, సిహెచ్ కోటేష్, జాటోత్ రమేష్, జవ్వాజి శ్రీనివాస్, భూక్య శ్రీకాంత్, పడ్డియా, రాంకుమార్, సురేష్, జగన్నాథం, కడియం వెంకన్న, తదితరులున్నారు.



# బిజెపి జిల్లా అధ్యక్షులుగా నిశిధర్ రెడ్డి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు గా రేగొండ మండలానికి చెందిన ఏడు నూతుల నీషిధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి న్నయడల లక్ష్మి నారాయణ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కడకంచి రమేష్ ప్రకటించడం జరిగింది. గతంలో నిషిధర్ రెడ్డి గారు భూపాలపల్లి అసెంబ్లీ కన్వీనర్ గా రేగొండ మండల సర్పంచిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ పరంగా నాపై మరోసారి నమ్మకం ఉంచి జయశంకర్ భూపాలపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు గంగారపు కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంఘటన) చంద్రశేఖర్, జి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , బంగారు శృతి , దుగ్యాల ప్రదీప్ రావు, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎండల లక్ష్మీనారాయణ , జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కడగంచి రమేష్ , రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి, చందుపట్ల సత్యపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమోళి గౌడ్ , వెన్నంపల్లి పాపన్న, చదువు రామచంద్ర రెడ్డి, కన్నం యుగంధర్, రాష్ట్ర నాయకులు జాన్నే మొగిలి, ఎన్నికల జిల్లా సహ రిటర్నింగ్ అధికారి లింగంపల్లి ప్రసాదరావు, రాయరాకుల మొగిలి రాష్ట్ర జిల్లా మండల నాయకులకు నా ఎన్నికకు సహకరించిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశం ఒక సాధారణ పదవి కాదని, కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టే గౌరవ భాధ్యతగా భావిస్తున్నాని తెలిపారు. నాపై నమ్మకాన్ని ఉంచిన పార్టీ నాయకత్వాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో బీజేపీ బలపడి, ప్రతి బూత్ స్థాయిలోనూ పార్టీ బలోపేతం అయ్యేలా శ్రమిస్తాను. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మండలాల నుంచి నగర డివిజన్ల వరకు, పట్టణాల నుంచి గ్రామాలకు పార్టీ సిద్ధాంతాలను, ప్రజా ఉద్యమాలను మరింత వ్యాప్తి చేసే దిశగా ముందుకు సాగుతామని అన్నారు. పార్టీ సీనియర్ నేతల మార్గదర్శకత్వంలో, రాష్ట్ర జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా జిల్లా స్థాయిలో కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి



తెలియజేయడం, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే నా మొదటి ప్రాధాన్యత. స్థానిక సంస్థల, కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను విజయం సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. పార్టీలో ఉన్న అనుభవ జ్ఞులైన నాయకులను, సమర్థ కార్యకర్తలను, కొత్త తరం యువతను ఒకతాటిపైకి తీసుకువచ్చి, సామాజికంగా ప్రభావం చూపే ఉద్యమాలను చేపట్టి ప్రజలకు పార్టీ యొక్క అసలైన సంకల్పాన్ని తెలియజేస్తామాన్నారు. ప్రతి కార్యకర్తను ఆదరిస్తూ, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారి శ్రమను గౌరవిస్తూ, పార్టీలో సత్వర నిర్ణయాలు తీసుకునేలా ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఈ పదవికి నన్ను సిఫారసు చేసిన మరియు నన్ను ఆదరించిన పార్టీ పెద్దలకు, క్షేత్ర స్థాయిలో అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నా రాజకీయ ప్రస్థానానికి మార్గదర్శకత్వం అందిస్తున్న పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మనం అంతా కలిసి బీజేపీ కాషాయ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు.

## బడా బాబులకు అనుకూలంగా కేంద్రబడ్జెట్

*మరిపెడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*




కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో 2025-26బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపు ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రానికి మరోసారి అన్యాయం చేసి బడాబాబులకు అనుకూలంగా బడ్జెట్ కేటాయించారని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథిగృహం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకరావాలని గత కొన్ని సంవత్సరాల నుండి ధర్నాలు చేస్తున్నా పట్టించుకోకుండా బడ్జెట్‌లో రైతులకు సంబందించిన ఊసే ఎత్తలేదని విమర్శించారు. రూ.50లక్షల కోట్ల బడ్జెట్‌లో అత్యధికంగా కార్పోరేట్లకు అనుకూలంగా ఉందని, విద్యా, వైద్యం, ఉపాధి రంగాలకు సరైన నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, దొంతు మమత, కొండ్ర ఉప్పలయ్య, దొంతు సోమన్న, భయ్య పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

*బయ్యారం,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*



కేంద్రబడ్జెట్‌లో తెలంగాణపై వివక్షను నిరసిస్తూ సోమవారం మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం సరికాదని, రాష్ట్రం నుండి కేంద్రానికి వేల కోట్లు టాక్స్ రూపంలో కడుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయకపోవడం దారణమన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు, ఎన్డియే కూటమి పాలిత రాష్ట్రాల్లో అధిక నిధులు విడుదల చేయడంపై విమర్శించారు. బిజెపి తీరు మారకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, కిషన్‌నాయక్, రామునాయక్, తమ్మిశెట్టి వెంకటపతి, సత్తిరెడ్డి, మంగిలాల్, మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి, అన్నపూర్ణ, నాగేందర్, మధుకర్‌రాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంసాగర్ కాలువనీటిని పాఖాలయేటికి మళ్ళించాలి

*గార్ల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:*



వేసవి కాలం ప్రారంభం కాకమునుపే గార్ల, బయ్యారం మండలాల పరిధిలోని పాఖాలయేటిలో నీరు ఎండిపోవడం, దీంతో పశువులు తాగునీరు లేక అలమటిస్తున్నాయని ప్రభుత్వం, జిల్లా అధికారులు చొరవచూపి శ్రీరాంసాగర్ కాలువనీటిని పాఖాల యేటికి మళ్ళించి నోరులేని జీవాలను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో కోరారు. పాఖాలయేటి పరివాహక రెండు మండలాలలో పశువులు దాహం తీర్చుకునేందుకు చుక్క నీరులేకుండా ఎండిపోవడం, దీనిఇక తోడు సాగుభూములు నీరుతడిలేక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, రైతులకు భారిగా పంటనష్టం వాటిల్లితుందని, అందుకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలుగా శ్రీరాంసాగర్ కాలువ నీటిని మళ్ళించి మండలాల ప్రజలను, రైతులను, మూగజీవాలను ఆదుకోవాలని కోరారు.

## మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలి

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా లో కేటీకే6 ఇంక్లైన్ కి భూపాలపల్లి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపె చక్రపాణి, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు గారు సందర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా మైనింగ్ స్టాఫ్ సోదరుల సమావేశం ఏర్పాటు చెయ్యగా వారు పలు మైనింగ్ స్టాఫ్ సమస్యల గురించి గడిపె చక్రపాణి వివరించారు. మైనింగ్ స్టాఫ్ సమస్యలను గని మేనేజర్ దృష్టికి తీసుకుపోగా మైన్ మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ పలు సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడం జరిగిందని గడిపె చక్రపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ చిరుత లక్ష్మినారాయణ గారు, మరియు మైనింగ్ స్టాఫ్ సోదారులు మెరుగు లచ్చయ్య, బి. లక్ష్మయ్య , శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆర్థిక పునరావస పథకం

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త:*

దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద ధరఖాస్తు చేసుకోవడానికి ప్రస్తుతం సంచాలకులు దివ్యాంగుల శాఖ హైదరాబాద్ వారు ఫిబ్రవరి 2 నుండి 12 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పించడం జరిగింది .కావున జిల్లాలోని దివ్యాంగులు ఫిబ్రవరి 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోగలరు అని తెలియచేయడం జరిగింది. కావున, అర్హులైన దివ్యాంగులు 12.02.2025 లోపు దరఖాస్తులు సమర్పించగలరు. అర్హత మరియు ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భూపాలపల్లి నందు నేరుగా కానీ లేదా ఫోన్ నెంబర్ 9652311804 ద్వారా కానీ సంప్రదించగలరనీ జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం సత్వరమే చేపటాలి

*గార్ల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:*



గార్లమండల పరిధి రాంపురం గ్రామసమీపాన ప్రవహిస్తున్న పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఎన్నో యేండ్ల తరబడి సరియైన రహదారి మార్గం లేక అనేక అవస్థలు పడుతున్న రాంపురం, మద్దివంచ గ్రామాల పరిధి గిరిజన గ్రామాల ప్రజలను ఆదుకోవాలని తెలంగాణ జనసమితి రాష్ట్రప్రధాన కార్యదర్శి ఇంచార్జి గోపగాని శంకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిధులు మంజూరు చేపించి నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా ప్రభుత్వం ద్వారా కృషి చేయాలని కోరుతు ముఖ్యమంత్రి సలహాదారులు వేంనరేందర్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణంనకు శంకుస్థాపనలతో అసంపూర్తిగా మిగిలిపోయాయని సత్వరమే నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు పూర్తిచేసి మండల ప్రజల ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. అందుకు ముఖ్యమంత్రి సలహదారులు వేంనరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ద్వారా నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, కన్వీనర్ జిల్లా యువజన సమితి భట్టు రాజేందర్ నాయక్, తదితరులు ఆయన వెంటున్నారు.

# కాటారం వార్త

# వివేకానంద ఉన్నత పాఠశాలలో అక్షరాభ్యాస వేడుకలు

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

వసంత పంచమిని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానంగా సరస్వతి అమ్మవారి జన్మదినంను పురస్కరించుకొని 58మంది చిన్నారులకు అయ్యప్ప ఆలయ పురోహితులు గండూరి భానుప్రసాద్ శర్మ, హనుమాన్ దేవాలయం పురోహితులు పూసల సిద్ధార్థ్ పర్యవేక్షణలో అక్షరాభ్యాస కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. మొదటగా కళశారధాన, నవగ్రహ పూజ, శ్రీ సరస్వతి అమ్మవారి అష్టోత్తర శతనామా పూజను పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయ దంపతుల




యుక్తంగా అమ్మవారికి అర్చనాది కార్యక్రమాలు వలుస వెంకటేశ్వర్లు, వందన నిర్వహించినట్లు తెలిపారు. తదుపరి విద్యార్థినీ, విద్యార్థులకు పలక, బలపం, తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వలుస వందన మాట్లాడుతూ..చదువుల తల్లీ శ్రీ సరస్వతి అమ్మవారి పూజా అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నటువంటి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు, చిన్నారి చిరంజీవులకు శుభాశిష్షులు అందజేస్తూ సరస్వతీ అమ్మవారి కరుణా కటాక్షములతో పల్లల్లో జ్ఞానవృద్ధితో పాటు చక్కటి జ్ఞాపక శక్తి, చదువుపట్ల శ్రద్ధ పెరుగుతుందని అ న్నారు. పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అక్షరాభ్యాస వేదికలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శ్రీ సరస్వతి దేవీ కృపకు పాత్రులవుతారని, చదువు ద్వారా మనం జ్ఞానాన్ని పొందుతామని, జ్ఞానమే జీవన గమనాన్ని నిర్ధేశిస్తుందని, జ్ఞానమే మానవాళికి శ్రీరామ రక్ష అని ఉద్బోదించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పాలను వినియోగదారులకు అందించాలి

**-కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-డేయిరీ పార్లర్‌ను ప్రారంభించిన మాజీ ఎంపిపి**

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో జిల్లెల మనోజ-శేఖర్‌లకు చెందిన కరీంనగర్ డేయిరీ పార్లర్‌ను సోమవారం కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య ప్రారంభించారు. అంతకముందు పార్లర్ నిర్వాహకులతో కలిసి పూజా కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన పార్లర్ నిర్వాహకులు మనోజ-శేఖర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైన పాలు, పాల పదార్థాలు వినియోగదారులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో వారితో పాటు దబ్బెట రాజేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, సారయ్య, బీరెల్లి మహేష్, జిల్లెల్ల శేఖర్, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతులు, లక్ష డప్పుల ప్రతుల ఆవిష్కరణ



కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

వర్గీకరణ సాధనకై ఈనెల 7న తలపెట్టిన వేల గొంతుకలు, లక్ష డప్పుల మహసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో లక్ష డప్పులు మహ ప్రదర్శన ప్రతులను ఆవిష్కరింపజేశారు. ఈసందర్భంగా మంతెన చిరంజీవి మాదిగ మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30ఏండ్ల పోరాటానికి హైదరాబాద్‌లో ఈనెల 7వ తేదీన ఏర్పాటు చేసిన సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున మాదిగలు, ఉపకులాలు, డప్పు కళాకారులు తరలిరావాలని కోరారు. ప్రతి ఇంటి నుంచి ఒక డప్పు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్, వర్కింగ్ ప్రసిడెంట్ గద్దల మహేష్, ఉపాధ్యక్షులు చీపెల్లి చిన్ని, గద్దల రమేష్, నీలాల రాజు, నీలాల సమ్మయ్య, సతీష్, రాఖి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాటారం రైతువేదికలో రైతునేస్తం

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

నేడు కాటారం రైతువేదికలో ఉదయం 10గంటలకు రైతు నేస్తం(వీడియో కాన్ఫరెన్స్)కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయాశాఖ అధికారులు సోమవారం ప్రకటనలో పేర్కోన్నారు. కార్యక్రమంలో అడవిపందుల బెడద, పంటల సంరక్షణ తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కావున మండల పరిధిలోని సంబంధిత రైతులు కాటారం రైతువేదిక వద్దకు సమయానుకూలంగా హజరు కావాలని తెలిపారు.

## ఉత్తమ అవార్డులను అందుకున్న 108 పైలట్స్

**-అభినందించిన డిస్ట్రిక్ మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్**

మహముత్తారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మహముత్తారం మండలకేంద్రంలో ఉన్నటువంటి పైలట్స్ వేముల స్వామి, పైడాకుల సంపత్‌లు 108 అంబులెన్స్‌లో అత్యవసర సేవలందిస్తూ అదేవిధంగా అంబులెన్స్ యొక్క మెయింటనెన్స్ చూసుకుంటూ బెస్ట్ కేఎంపిఎస్ గత 6నెలలుగా రిపోర్ట్స్ ప్రకారం ఎన్నో అత్యవసర సేవలందిస్తూ బెస్ట్ కేపిఎల్ తీసుకువచ్చినందుకు ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ గుర్తించి వారిని బెస్ట్ ఉత్తమ పైలట్‌గా గుర్తించి, వారికి స్టార్ అవార్డ్స్ ప్రశంస పత్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. అదేవిధంగా మరెన్నో అత్యవసర సేవలు మండలంలోని ప్రజలకు అందిస్తూ ఇంకెన్నో బెస్ట్ ఉత్తమ అవార్డులను అందుకోవాలని అభినందించారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

**-ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ రమేష్**

మహముత్తారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ పరిధిలో డ్రింకింగ్ వాటర్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు గ్రామ పంచాయతీ నీటి సరఫరా చేసే మోటార్లు, చేతిపంపులని పరిశీలించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ శాఖలు కలిసి చర్యలు తీసుకోనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ రమేష్, పంచాయతీ కార్యదర్శి వేణు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోట రవిని పరామర్శించిన మాజీ మంత్రి

**మల్హర్ రావు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు కోట రవి తండ్రిగారైన కోట రాజేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం గోదావరిఖని లోని ఆయన నివాసంలో వారి కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశం చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు గోనె శ్రీనివాస్ రావు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తాజుద్దీన్, పెద్దతుండ్ల తాజా మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు మరియు పార్టీ నాయకులు వాలా యాదగిరిరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసరపు నరేష్**

మల్హార్ రావు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఈనెల 7వ తేదీన జరగబోయే లక్ష డబ్బులు వేల గొంతుకలు కార్యక్రమ వాల్ పోస్టర్లను మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో మండలంలోని నాచారం గ్రామంలో సోమవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఏడవ తేదీన జరిగే కార్యక్రమానికి ప్రతి ఒక్క మాదిగ మరియు మాదిగ అనుబంధ కుల సంఘాల నాయకులు, ప్రజలు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంతెన సమ్మయ్య మాదిగ, ధరావత్ రవి, గాజు శ్రీనివాస్, బండారి చిన్న ముత్తయ్య, ఆకుల సమ్మయ్య, పోలవేణి భాస్కర్, ఇశ్నపు శంకర్, కన్నూరి అశోక్, దుగ్యాల సంపత, ఇశ్నపు అనిల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వేల గొంతుల సభకు తరలి రావాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్**

రేగొండ, ఫిబ్రవరి 3. ప్రభాతవార్త :

ఈనెల ఏడో తేదీన జరిగే లక్ష డప్పులు వేల గొంతులు బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఫిబ్రవరి 7వ తారీకు జరగబోయే బహిరంగ సభ వాల్ పోస్టర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వేరు సంపత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్ హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం విజయవంతం చేసి ఏ బి సి డి వర్గీకరణకు మండలం లోని ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరాబాద్ కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ మోరే బిక్షపతి, రొంటాల చిరంజీవి, మల్యాల భద్రయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ తో తెలంగాణకు అన్యాయం.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.

*శాయంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో తెలంగాణకు అన్యాయం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో సామాన్య ప్రజలకు తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి బిజెపికి ఎనిమిది ఎంపీలు ఉన్న బడ్జెట్లో ప్రాధాన్యత దక్కలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్ కు వరాలు.. తెలంగాణకు మొండి చేయి చూపెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చక్రపాణి, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర ప్రకాష్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మార్కండేయ, చింతల రవిపాల్, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్, కట్టయ్య, వరదరాజులు, మస్కి కుమార్, మోతే వెంకటేశ్వర్లు, అరికిల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి3*

మానవత్వానికి... నిజాయితీకి నిలువెత్తు రూపం పోరాటాల గడ్డపై ఉద్భవించిన వీర వని తనియోజకవర్గ ప్రజల కోసం అలుపెరుగనిపోరాటం చేసిన దీశాలి పాలకుర్తి శాసనసభ్యురాలు గౌఖిఖిశ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు హన్మకొండ : ఈ రోజు గౌఖిఖి ఎమ్మెల్యే గారి జన్మదినం సందర్భంగా గుగులోత్ హరిలాల్ నాయక్ జగన్నాధపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మల్లికాంబ మనోవికాస బాలల కేంద్రంలో (MALLIKAMBA INSTITUTE OF MENTALLY HANDICAPPED AND ASSOCIATED DISABILITIES CENTER)లో ఎమ్మెల్యే గారి పుట్టినరోజు వేడుకలో పిల్లలతో కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తూరి నాగరాజు యువనాయకులు గుగులోత్ మంగులాల్ తాజా మాజీ వార్డు సభ్యులు కందుకూరి కృష్ణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఈ కార్యక్రమంలో మనోవికాస బాలల కేంద్రం నిర్వాహకులు తదితరులు ఉన్నారు.



# పరకాల పట్టణంలో ట్రా'ఫికర్'

## ఇరుకుగా రోడ్లు..పెరిగిన వాహనాల రద్దీ
## రోడ్లపైనే తోపుడు బండ్లు, వాహనాల పార్కింగ్

*( పరకాల ప్రభాత వార్త )*

పట్టణంలో పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారులు విస్తరణకు నోచుకోకపోవడం, రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో ట్రాఫిక్ స్తంభిస్తుండడంతో వాహనదారులతోపాటు ప్రజలు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేయడంతో మెయిన్‌రోడ్లపై తరచుగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వాహనదారులు ఇష్టానుసారం వ్యవహరించడంతో ట్రాఫిక్ నిబంధనలు ఏమాత్రం అమలు కావడంలేదు. ప్రధాన రహదారులపై ప్రయాణించాలంటే వాహనదారులు విసుకు చెందుతున్నారు. డివిజన్ కేంద్రం కావడంతో సుమారు 8 మండలాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు పరకాలకు వస్తుంటారు. పట్టణంలోని మెయిన్‌రోడ్లతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఎక్కడిపడితే అక్కడ పార్కింగ్ చేయడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది ప్రధానకూడళ్ల వద్ద ట్రాఫిక్ కష్టాలు..పట్టణంలోని ప్రధానకూడళ్లు అయిన బస్టాండ్ చౌరస్తా, వెల్లంపల్లి రోడ్డు, హుజురాబాద్ రోడ్డు, జయ దియేటర్ రోడ్డు లలో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ప్రధానకూడళ్లలో వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉండడం, వీటి సమీపంలోనే ఆర్టీసీ బస్టాండు ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు తీవ్రమవుతున్నాయి. బస్టాండ్ చౌరస్తా, హుజురాబాద్ రోడ్డు లో తోపుడుబండ్లు, చిరువ్యాపారులు రోడ్లపైనే తమ వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్లు విస్తారంగా లేకపోవడం ఇరువైపులా వ్యాపారసముదాయాలు ఉండడంతో వినియోగదారులు వస్తువుల క్రయవిక్రయాల కోసం వచ్చినప్పుడల్లా ద్విచక్రవాహనాలను, నాలుగు చక్రాలవాహనాలను రోడ్డుపైనే ఉంచి తమ పనులను కొనసాగించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. వాహనాలను రోడ్లపైనే పార్కు చేయడంతో ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది. అలాగే పట్టణానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి వందలసంఖ్యలో విద్యార్థులు ఆయాపాఠశాలలకు వచ్చి ఈ బస్టాండ్ చౌరస్తా గుండా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ సమస్య తీవ్రం కావడం, వాహనాల రద్దీ ఏర్పడడంతో ప్రాథమికస్థాయి విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లల విషయంలో ఆందోళన చెందుతున్నారు. చర్యలు తీసుకోని అధికారులు..పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిచాలని ప్రజలు కోరుతున్నారు. పెట్రోలిం గ్, ట్రాఫిక్ పోలీసులు వాహనాలు సైరన్ వేసుకుంటూ అనేక సార్లు అటు ఇటూగా రౌండ్స్ వేయడమే తప్ప ట్రాఫిక్‌ను క్లియర్ చే యడంలో శ్రద్ధ చూపడం లేదని విమర్శిస్తున్నారు. ట్రాఫిక్‌ను ఏ మాత్రం పట్టించుకోని పోలీసులు మ ధ్యాహ్నం, సాయంత్రం పలు సెంటర్లలో కాపు కాస్తూ వాహనదారులకు మాత్రం జరిమానాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపైనే వ్యాపారాలు చేస్తున్న కనీసం వారిని హెచ్చరించిన దాఖలాలు కనిపించడం లేదని అంటున్నారు. పలు కూడళ్లల్లో నిర్వహించే కొంతమంది ట్రాఫిక్ కానిస్టేబుళ్లు ట్రాఫిక్ క్లియర్ చేయకుండా తమకు ఏమీ పట్టనట్టు ఫోన్‌లు చూసుకోవడం, రాంగ్ రూట్, త్రి బుల్ రైడింగ్ చేసే వారి వాహనాల ఫొటోలు తీయడానికే పరిమితమవుతున్నారని ఆరోపిస్తున్నారు.





# హన్మకొండ వార్త

# కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ శ్రేణుల నిరసన జ్వాలలు

*ఫిబ్రవరి 3, ప్రభాతవార్త బాలసముద్రం :*

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపడపట్ల అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో హనుమకొండ జిల్లా అశోక జంక్షన్ లో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పై వివక్ష చూపడం సరికాదన్నారు. 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండికూడా



తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్న నిధులు తేవడం వారి పనితనానికి నిదర్శనం అని తెలిపారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి వందల కోట్లు టాక్స్ రూపంలో కడుతున్నప్పటికీ కనీస మోలిక సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేయకపోవడం దారుణమని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు, ఎన్ డి ఏ కూటమి పాలిత రాష్ట్రాల్లో అధిక నిధులు విడుదల చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్య వంతులని బీజేపీ వ్యవహారాన్ని గమనిస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీరు మారకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ఇవి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవి, మామిండ్ల రాజు, సయ్యద్ విజశ్రీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అంకుస్, బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ రాజ్ కుమార్, నాయకులు పులి రాజు, కూర వెంకట్, మార్క విజయ్, సారంగం, నసీం జా,కుర్షిద్, నలుబోల సతీష్, చీకటి ఆనంద్, డాక్టర్ శ్రవణ్, నల్ల సత్యనారాయణ, బాబాయ్, ధనుంజయ్, కోన శ్రీకర్, జాఫర్ , హరిసింగ్, అరూరి సాంబయ్య, మేరీ, మున్నీ, సుగుణ, అనిల్, లహరి, రేవతి, సుకన్య, శ్వేత డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, ఒరుగంటి





# అట్టహాసంగా కొనసాగుతున్న ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపులు

పేదలకు సేవ చేస్తున్న జంపన నాయక అభినందనీయుడు
ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్
మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.
కంటి సంబంధ సమస్యలతో ములుగు నియోజకవర్గంలో ఎవరు
కూడా బాధపడద్దనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని పూనుకున్నాను
బీఆర్ఎస్ ములుగు జిల్లా, నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న



**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో నేడు 11వ విడత ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్ మరియు బిపి,షుగర్ తదితర సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు క్యాంపు ములుగులో నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో బీపీ షుగర్ కంటి చెకప్ దాదాపు 144 ఓపి చూడగా అందులో 44 మంది కంటి ఆపరేషన్ కు హైదరాబాద్ శంకర హాస్పిటల్ కు పంపించడం జరిగింది. ప్రజలు కంటి సమస్యలతో 100 కు 30 మంది మనము తీసుకునే ఆహారపు అలవాట్లతో అదేవిధంగా సెల్ ఫోన్స్,టీవీలు చూడడం వల్ల చాలామంది కంటి సంబంధ సమస్యలతో బాధపడుతున్నవారు ఉన్నారు.ఇలాంటి క్యాంపులు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఫీనిక్స్ ఫౌండేషన్తో కలిసి ఇంకా ఎన్నో,ఎన్నెన్నో క్యాంపులు నిర్వహించడం వలన పేద ప్రజల సమస్యలను నివారించావచ్చనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని భవిష్యత్తులో కూడా ఆరోగ్యానికి సంబంధించిన వివిధ క్యాంపులు కూడా నిర్వహిస్తామని భూక్య జంపన్న తెలిపారు. నిరుపేద ప్రజలకు ఏదో ఒక విధంగా సేవ చేయాలనే దృక్పథంతో ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ రోజుల్లో కూడా నేనున్నానంటూ ఏదో ఒక రూపంలో సమాజానికి తిరిగి ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వస్తూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు మళ్లీ ప్రపంచాన్ని చూసే విధంగా చూపు వచ్చే విధంగా పునఃజన్మాన్ని తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తున్న కృషివలుడు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తూ ప్రజల పెన్నిధిగా పేరుపొందుతూ జీవితాంతం ప్రజల గుండెల్లో నిలిచిపోయే వ్యక్తిగా సేవలు చేస్తున్న జంపన్న గారు ప్రజలపై ఉన్న మమకారంతో ప్రజాసేవకు అంకితమైన వీరికి తప్పక ప్రజల ఆధారాభిమానాలు అందుతాయని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆపరేషన్ కు వెళ్తున్న కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు మాట్లాడుతూ మేము మా లాంటి పేద ప్రజల కోసం మా శ్రేయస్సు కొరకు ఇంతటి సదుపాయం కల్పిస్తున్న వీరికి తప్పకుండా మా పెద్ద కొడుకు వలె ఎల్లప్పుడూ మా గుండెల్లో ఉంటాడని మాకు సహాయం చేస్తున్న భూక్య జంపన్న గారికి జీవితాంతం మేము రుణపడి ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాలపు రాజు గంగపుత్ర , వీరబోయిన రాజేందర్ ముదిరాజ్,బాదావత్ రాజ్ కుమార్, అన్నారపు నాగర్జున కన్నెబోయిన విక్రమ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, మంగులాల్, కిట్టు నాయక్, జన్ను దేవేందర్, ప్రసాద్ గౌడ్, నిరంజన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేలాది గొంతులు దండోరా ఉద్యమానికి తుడుం దెబ్బ మద్దతు

. పసర చౌరస్తా లో కుమ్రం బీం విగ్రహానికి పూల మాలతో ముందు
భారీగా ఆదివాసి ల డోలీలతో ప్రదర్శన.
ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ కర పత్రాలు ఆవిష్కరణ.
ఆదివాసీ డోలీలతో దద్దరిల్లిన పసర చౌరస్తా.
లక్షలాది డప్పుల ప్రదర్శనలో తుడుం దెబ్బ సాంస్కృతిక
రూపాలతో పాల్గొంటాం.
తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గోవిందరావు పేట మండలం పసర చౌరస్తా లో కుమ్రం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత కృష్ణ సభాధ్యక్ష తలో వట్ట ఉపేందర్ ఈ కార్యక్రమానికి హాజరై కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వట్టం ఉపేందర్ మాట్లాడుతు,ఈనెల 7న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జరగబోవు లక్షల డప్పులు వేలాది గొంతులు సాంస్క ృతిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి, ఆదివాసి ఉప తెగలు తుడుం దెబ్బ నేతృత్వంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని వట్టం ఉపేందర్ తెలిపారు. దేశంలో అత్యంత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరించండి ఆదేశాలను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ల పేర్ల కాలయాపన చేస్తుందని కాలయాపన తో జాప్యం చేయాలని చూస్తుందని జాప్యం పై షెడ్యూలు కులాలలోని షెడ్యూలు తెగలలోని అణగారిన బిడ్డలకు అన్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ల ప్రకారంగా వర్గీకరణ న్యాయ సమ్మతం తేల్చి చెప్పినప్పటికీ కాలయాపన తో కల్లి బొల్లి మాటలతో కాలం వెళ్లదియాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని ఇట్లాంటి చౌక బారు వేషాలు మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వట్టం జనార్దన్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రామణాల లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ ఆదివాసి సంఘాల రాష్ట్ర సమన్వయ కర్త పుట్ట రవిమాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్ కుమార్, నాయక పోడ్ దెబ్బ ములుగు నియోజక వర్గ అధ్యక్షులు ఎర్నే ధనుంజయ్ నాయక పోడ్ తుడుం దెబ్బ అనుబంధ సంఘం ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమురం లక్ష్మి కాంత, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆదివాసి కో ఆర్డినేషన్ నాయకులు నెమలి నర్సయ్యమాదిగ, ములుగు జిల్లా ప్రజా సంఘాల జెఏసి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు ఇరుగు పైడిమాదిగ, ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముర్రం ఈశ్వరమ్మ, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూనెమ్ బాల కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దుగ్గరపు వీరభద్రమ్ మాహుబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకట రత్నం మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూల్లూరి కర్ణాకర్ మాదిగ తుడుం దెబ్బ జిల్లా ముఖ్య నాయకులు ఈక జగ్గారావు, పెండగట్ల బాలరాజు, వ్యట్ల తదితరులు వందలాది ఆదివాసీలు పాల్గొనినారు.

# వాయిద్య కళాకారుల మండల కమిటీ ఎన్నిక

**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** వాయిద్య కళాకారుల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ములుగు మండల బ్యాండు వాయిద్య కళాకారుల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక చేసుకోవడం జరిగింది. జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద సోమవారం రోజున నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు యం డి అంకూస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం కిరణ్ హాజరై మండల ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కిరణ్ మాటా ్లడుతూ బ్యాండ్ వాయిద్య కళాకారులు ఐక్యమత్యంతో కలసి ఉండాలని అన్నారు. మన సమస్యల సాధన కోసం మనం ఏకమై మన హక్కులను సాధించు కోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బ్యాండ్ వాయిద్య కళా కారులను గుర్తించి ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేయాలని అన్నారు. శుభకార్యాలకు వాయిద్యాలు చేస్తూ జీవనోపాధి గడుపుకునే మన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించాలని కోరారు. అనంతరం మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నరు. కార్యవర్గంలో మండల అధ్యక్షులుగా తాళ్ల లక్ష్మీ నరసయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చించు రవి, ప్రధాన కార్యదర్శి ఎండి అంకూస్, మండల గౌరవ అధ్యక్షులుగా డి ఐలయ్య, గొంది సాంబయ్య, ఎండి జానీ పాషా, ఉపాధ్యక్షులుగా కడారి సాంబయ్య, ముఖ్య సలహాదారులు డి. మహేందర్, సంగు ఒదెలు, జెర్రిపోతుల సమ్మయ్య, తంగళ్ళపల్లి కుమార్, గింది సాంబయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాలుగు సంవత్సరాల పాటుగా కొనసాగే ఈ కార్యవర్గం బ్యాండ్ వాయిద్య కళాకారులకు అండగా ఉండాలని వారు ప్రమాణం చేశారు.



# ములుగు వార్త

## నాటు సారా స్థావరాలపై పోలీసుల దాడులు

2 వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం- 5 గురిపై కేసులు నమోదు



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)** నాటుస్థావరాల పై పోలీస్ లు ఆకస్మిక దాడులు చేసారు. వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో పోలీసులు సోమవారం ఉదయం కార్డన్ అండ్ సర్చ్ తనిఖీలు నిర్వహించారు. సారా స్థావరాలపై దాడులు చేసారు. ఈ సందర్భంగా 2 వేల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. పోలీసుల దాడులను ముందే పసిగట్టిన దొంగ సారా వ్యాపారులు అడవుల్లోకి పరుగులు తీశారు. ఈ సందర్భంగా దాడుల్లో పాల్గొన్న వెంకటా పురం సివిల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే. తిరుపతిరావు మాట్లాడుతూ గుడుంబా, గంజాయి వంటి నిషేధిత తయారీ, విక్రయాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. అలాగే అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా భూక్యా జవహర్ లాల్



**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సంఘటన పర్వ్ 2024 ఎన్నికల నియమావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి శ్రీ ఎండల లక్ష్మినారాయణ గారు శ్రీ భూక్యా జవహర్ లాల్ గారిని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి శ్రీ డాక్టర్ పి. విజయ చందర్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పదవికి నన్ను సిఫారసు చేసిన పెద్దలకు, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి వర్యులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి గారికి కేంద్ర హోం శాఖ మంత్రి వర్యులు జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ బండి సంజయ్ గారికి,మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు గారికి, ములుగు జిల్లా అధ్యక్షుడు శ్రీ సిరికొండ బలరాం గారికి ములుగు జిల్లా పదాధికారులు,మండల అధ్యక్షులు జిల్లా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాయినిగూడెం లో న్యాయవిజ్ఞాన సదస్సు



**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ క్యాన్సర్ డే సందర్భంగా ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి )లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ, పొగాకు, గుట్కాలు,సిగరెట్లు, గంజాయి తీసుకోవడం వలన క్యాన్సర్ వస్తుందని,వీటికి దూరంగా ఉండాలని, క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే వ్యాధి నుండి బయట పడవచ్చని, ఆరోగ్య వంతమైన ఆహారపు అలవాట్లతో మరియు ప్రతి రోజు వ్యాయామంతో ఎటువంటి జబ్బులు రాకుండా చూసుకోవచ్చని,మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డి. ప్రసాద్, వి. సత్యకుమారి,సి హెచ్ .అన్నపూర్ణ,వి. సుజాత, టీ. నిర్మల మేరీ,తదితరులు పాల్గొన్నారు.

# కాటాపురం పశువుల ఆసుపత్రిపై నిర్లక్ష్యమెందుకో,,?

**వచ్చేది వేసవికాలం రోగాలకు నిలయం,,**
**పధేండ్లుగ డాక్టర్, సిబ్బందిని నియమించలే,,**
**కాటాపురం ఏరియకు వేలాది పశువులు**
**తాడ్వాయి వెటర్నరీ సాయకులు,, గోపాలమిత్రనె**

తాడ్వాయి ప్రభాతవార్త (ఫిబ్రవరి03) వచ్చేది వేసవికాలం ఎండతీవ్రత బాగా ఉంటుంది. అదేవిదంగా పశువులకు ప్రబలె రోగాలప్రభావం కూడ బాగానె ఉంటుంది. ఎండకు వేడెక్కిన పశ్చిగడ్డిని తింటుంటాయి. పొలాల్లోని గుంటల్లో వేడిక్కిన నీరుతాగితె గుండెబ్బు(దొమ్మలు)లు వస్తుంటాయి. జబ్బురాగానె టీట్ మెంట్ లేకపోతె పశువుమృత్తి చెందును. ఎనిమిది గ్రామ పంచితీల్లో 18 గ్రామాలు ఉంటాయి. ఒక్కోక్క గ్రామంలో 50 నుంచి100,, 150 ఉంటాయి. వీటికి రోగాలు వస్తె డాక్టర్లు అటెండర్లు లెనందున మృత్యువాత పడవల్సింది అనిరైతులు అంటున్నారు. ఉన్నాటువంటి ఆసుపత్రిభవనం శిథిలావస్థకు చేరి కూలు తుంది.డాక్టర్లు లేరు ఇటు భవనం లేదు.పశువైద్యాన్ని గాలికి వదిలేసి నట్లుంది. తాడ్వాయికి చెందిన వెటర్నరీ సాయకులు, గోపాలమిత్ర తాత్కాలికంగ పశులు రోగాలబారిన పడకుండా వైద్యంచేస్తు, పశువులు మృతిచెందకుండా కాపాడు తున్నారు.ఎన్నోదపాలుగ గ్రామసభలలో, మండల కేంద్రమైన సభల్లో పశువుల ఆసుపత్రి భవనం కూలిందని,డాక్టర్లని నయ మించాలని చెప్పారు. అధికారులు ఈచెవితో విని ఆచెవితొ వదిలేస్తున్నారు. పదేండ్ల కాలంగా ఈ సమస్యను గాలికి వదులు




తున్నారనె ఆరోపనలు వస్తున్నాయి..కాటాపురం గ్రామంలోనె 150 పాడిగేదెలు, మేకలు, గొర్రెలు, ఆవులు,,దుక్కిటెద్దులు ,ఉన్నాయి. మిగతా గ్రామాలలో ఊరికి200 పశులు ఉన్నాయి డాక్టర్ లేనందున వీళ్లనె తీసుకెల్లి తాత్కాలిక వైద్యం చేపిస్తున్నారు. కాటాపురం పశువుల ఆసుపత్రి భవనం నిర్మించాలని, డాక్టర్, సిబ్బిందిని నియమించాలని పలుగ్రామాల రైతులు కోరుతున్నారు. ఆసుపత్రిలేక ,డాక్టర్లు లేక రైతులు నానా అవస్తులు పడుతున్నారు. ఒక్కక్కసారి రోగాలు విషమించి పశువులు మృతి చెందుతున్నాయి. ఎద్దలైతె పొలాలు సాగుబడికి లెక వ్యవసాయం కుంటు బడుతుంది. పాడిగేదె అయితె అర్థికవనరులు నష్టపోతున్నారు.

ఏటూరునాగారం వార్త

## వాడబలిజ సేవాసంఘం క్యాలెండరు ఆవిష్కరణ

**క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం**




**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త** ఒడబలిజ సేవాసంఘం క్యాలెండర్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం ఆవిష్కరణ చేసారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కు ఆ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భాగా నాయకులు మాట్లాడారు. ఒడబలిజ కులం ఎంతో వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ పథకాలు అందేలా ఎమ్మెల్యే కృషి చేయాలనీ కోరారు.కుల సర్టిఫికెట్స్ జారిచేసేలా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యే ను కోరారు.పలు సమస్యలు ఎమ్మెల్యే కు విన్నవించగా పరిష్కరిస్తా అని హామీ ఇచ్చినట్లు ప్రకటనలో తెలిపారు.వాజేడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నికైన నాయకులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గగ్గూరి రమణయ్య,తోట మల్లిఖార్జున్ రావ్,గార ఆనంద్,గగ్గూరి రమేష్, తోట ప్రశాంత్, బొల్లె ఆదినారాయణ, అల్లి నరేష్ ,కొప్పుల నరసింహారావు, ఎర్రవుల ప్రేమ్, గార సాంబాశివరావు, గౌరారపు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాలి....**
**సి పి ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు సామ నాగిరెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు సామ నాగిరెడ్డి సంతాప సభ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా నాగిరెడ్డి చిత్రపటానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయనకు సంతాపం ప్రకటించారు. అనంతరం కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ నాగిరెడ్డి ఇటీవల ఆకస్మిక మరణం పార్టీ శ్రేణులను కలిసివేసిందని అన్నారు. గత 40 సంవత్సరాలుగా నాగిరెడ్డికి పార్టీతో అనుబంధం ఉందని ఆయన అనేక పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు . పార్టీ కార్యకర్తలు కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉన్నారని అన్నారు. నాగిరెడ్డి ఎర్రజెండా కోసం చివరి బొట్టు వరకు అహర్నిశలు కృషి చేశారని పార్టీకి ఆర్థికంగా హార్దికంగా అనేక సహాయ సహకారాలు అందించారని తెలిపారు. పసర గ్రామ ఉద్యమ నిర్మాణం లో ఆయన పాత్ర మరవలేనిదని అన్నారు. ఆయన రైతాంగ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ఆయన కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు అంబాల పోశాలు, మండల కమిటీ నాయకులు అంబాల మురళి, కె సదానందం కె కృష్ణారావు, మంచాల కవిత, కే రాజేశ్వరి ,కె సూర్యనారాయణ, ఎం ఉపేంద్ర చారి, పి రాజు ,జి ఐలయ్య, ఎం సాంబయ్య, ఎస్ సువర్ణ, కే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రూట్ ఫారం 5,6, 7. తేదీల్లో సమ్మక్క సారలమ్మ జాతర

**ఆలయ పూజారి ఈసం సమ్మయ్య**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలంలోని ఫ్రూట్ ఫారం గ్రామంలో ఫిబ్రవరి 5 6 7 తారీకులలో జరగబోతున్న సమ్మక్క సారక్క మినీ జాతర జరుగుతుందని చల్వాయి గ్రామ మాజీ సర్పంచ్ సమ్మక్క సారలమ్మ పూజారి ఈసం సమ్మయ్య అన్నారు. పూజారి ఈసం సమ్మయ్య మాట్లాడుతూ, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఫ్రూట్ ఫారం గ్రామం నందు సమ్మక్క సారలమ్మ జాతర గ్రామంలో జరుపుకుంటామని ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని సుమారుగా 50 ఏళ్లుగా ఇక్కడ జాతర జరుపుతున్నామని ఆయన అన్నారు. ఎప్పటిలాగే ఈ ఏట జరగబోయే మినీ జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని పూజారి ఈసం సమ్మయ్య కోరినారు.

## రాష్ట్ర ప్రభుత్వ కులగణన రిపోర్ట్ బోగస్.!

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలి..!!**
**చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి.**
**అచ్చునూరి కిషన్ ముదిరాజ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు.**



**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన రిపోర్ట్ అంత బోగస్ అని తెలియజేస్తూ కులగణన సర్వే 50 శాతం కూడా పూర్తి కాలేదని, కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తక్షణమే అమలు చేసి రాహుల్ గాంధీ ఆశయం కులగణనఖీను తెలంగాణ లో రాష్ట్రంలో అమలు చేసి ప్రజల ఆదారాభిమానాలు పొందాలని చేస్తున్న కృషిని, రాష్ట్రంలో ఉన్న ఆగ్ర కులాలు, బీసీఖిల లెక్కలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అత్యధికంగా ఓటర్లు కల్గిన ఎస్సీ, ఎస్టీ, బీసీఖిలేనని రాష్ట్ర ప్రభుత్వం గుర్తెరిగి, బీసీఖిలు ఆగ్రహావేశాలకు, ఆందోళనలకు గురికాక ముందే బీసీఖిల లెక్కలను స్పష్టంగా తెలంగాణ సమాజానికి తెలియపరచి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ఖిను తక్షణమే అమలు చేసి"రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించి, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీ కులాలు కర్రు కాల్చి వాత పేడుతారని, రాష్ట్ర ప్రభుత్వాన్ని "ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ హెచ్చరిస్తుంది", అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ తెలిపారు.

## కాటాపురంలో వసంత పంచమీ మహోత్సవం

**రామాలయంలో మహోత్సవ పూజలు**
**చంటీ పిల్లలకు అక్షర అభ్యాస మొక్కులు**



**తాడ్వాయి ప్రభాతవార్త (03ఫిబ్రవరి)** వస్తుందని మహోత్సవాన్ని పురస్కరించు కుని చాలా గ్రామాలలోని ఆలయా లలో పూజలు నిర్వ హించారు. ఈక్రమంలో మండలం లోని కాటా పురం, నర్సా పురం, పంబాపుర, తాడ్వాయి, ఇందిరా నగరం, మేడారం ఆలయాలలో గ్రామంలో వాళ్లు వసంత పంచమి మహోత్సవ పూజలను పూజారితో నిర్వహించారు. ఇంటిల్లిపాది ఆరోగ్యంగా ఉండాలని ఆదిదేవునికి పూజలు చేసి మొక్కుబడులను సమర్పించారు. కాటాపురంలో ని చాలామంది ఈపూజలను చేసి పూజారి ఆశీర్వాదాలు పొందారు. రామాలయ వీదిలో మద్దూరి రామయ్య మనవడు అన్నప్రాసన పూజలను నిర్వహించారు. ఇంటిల్లిపాది పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఐలాపురంలోని బట్టురాజు ఇంట్లో గృహప్రవేశం పూజలను నిర్వహన సందర్బంగా రామాలసంలో పూజారితో గుడిలో పూజలను నిర్వహించి ఆశీర్వాదం పొందారు. గ్రామంలో చాలామంది చంటిపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. మరికొం తదరు వసంతపంచమి మహోత్సవం పూజలను చేయించారు. కాటాపురం, ఐలాపురం, బెస్తగుంపు, గౌడకాలని, తాడ్వాయి, ఇందిరానగరం గ్రామాలలో ఈవసంత పూజలను చేయించడం విశేషంగా ఉంది.

## కొంగుబంగారం...మినిమేడారం

**తాడ్వాయి ప్రభాతవార్త ఫిబ్రవరి03** భక్తులకు కొంగుబంగారం అయిన సమ్మక్కసారలమ్మ దేవతల మినిజాతర రానెవచ్చింది. మళ్లీవచ్చే బుధ,గురు,శుక్ర వారాలు శనీవారం తోలాస్టుగ ఉంటుంది. బుధవారం గుడి,గద్దెలు శుద్దిచేసె పండుగను పూజారులు నిర్వహిస్తారు.శుక్రవారం సమ్మక్కసారలమ్మ ఆలయాల నుంచి పూజారులు గద్దెలకు తరలిస్తారు. ఆరోజుభక్తుల మొక్కులు ఉంటాయి. నిండుజార లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి దేవతల రాకకోసం ఎదురు చూస్తారు .శని వారం రోజున దేవతలను పూజారులు ఆలయాలకు చేర్చుతారు . ఆదివారం జాతరకు వచ్చిన భక్తులంతా గమ్యస్తానాలకు వెల్లుతారు అందు బాటులోకి పనులు!!

# కేంద్ర బడ్జెట్లో రాజకీయ అవసరాలకు పెద్దపీట

## అంకెల గారడితో మాయ చేసి మసిపూశారు

## తెలంగాణపై బిజెపి విద్వేషం చూపుతోంది

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఫిబ్రవరి 3 (ప్రభాత వార్త )*

బిజెపి ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ ను రాజకీయ అవసరాలకు వాడుకుంటుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్ లో తెలంగాణకు సముచిత న్యాయం చేయకపోవడాన్ని నిరసిస్తూ..పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య తో కలిసి ఎమ్మెల్యే ధర్నా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడితో మాయ చేసి మసి పూసిందన్నారు. ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు ఇవ్వకుండా నిర్లక్షం ప్రదర్శించారని విమర్శించారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలను పంపినా బుట్టదాఖలా చేశారన్నారు. కేంద్రప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తూ.. తెలంగాణకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయపడుతుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల వివక్ష చూపిందన్నారు. కేంద్రం వివక్షను ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సాయం చేయాలని పలుమార్లు కేంద్రానికి నివేదికలు ఇచ్చినాపట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి ఎంపీలను ఎనిమిది మందిని గెలిపిస్తే తెలంగాణ ప్రజల పట్ల కేంద్ర ప్రభుత్వం మాత్రం బడ్జెట్ కేటాయింపులు వివక్ష చూపిందని అన్నారు. రాజకీయ వేదికలపై ఎన్నో ఉపాయాలు చెప్పే బిజెపి నాయకులు బడ్జెట్ లో సరియైనవాటా ఎందుకు తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడే భాగంలో మాత్రం బడ్జెట్ లో మొండి చేయి చూపడం బిజెపి వైఖరి ఏంటో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బిజెపి ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనించాలని కోరారు. దేశంలోని ఇతర రాష్ట్రాలలో బిజెపి ప్రాతినిధ్యం వహించే, త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల్లో భారీ కేటాయింపులు చేశారని ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన6 గ్యారెంటీలు, హామీలను అమలు చేస్తూ అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామని, ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ....బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, గత 10 సంవత్సరాల నుండి ప్రజలకు మొండి చేయి చూపాలని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పుచేసి ప్రజల నెత్తిన భారం మోపిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒకసారి చూపుతోందని, బడ్జెట్లో కేటాయింపులు చేయలేదన్నారు. బిజెపి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలందరిలోకి తీసుకెళ్లాలని పిలునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిజెపి మేలుతో రాష్ట్రాల పట్ల ఈ విధంగానే వివక్ష చూపిస్తే రాబోయే ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, మాజీ జెడ్పిటిసి పాడి కల్పనాదేవి, సీనియర్ నాయకుడు గోనాథ్, పరకాల పట్టణ, మండల అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ..!

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

బడ్జెట్ విషయంలో తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పట్ల కాంగ్రెస్ నాయకులు సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లాపార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాటాలను గౌరవించి, అమరుల త్యాగాలను గుర్తించి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏనాడూ తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఒక్కరూపాయి కేటాయించలేదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో మోడీ ప్రధానిగా ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు. నరేంద్ర మోడీ, బీజేపీ పార్టీ మొదటి నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా, అగౌరపరిచే విధంగా, ప్రజల ఆకాంక్షను అవమానించే విధంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణకు ఏరకంగా సహకరించడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రధాన మంత్రిని, కేంద్రమంత్రులను కలిసి అనేక సార్లుఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడంలేదని, విభజన హామీలను పరిష్కరించడంలేదని అన్నారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక విధాలా బడ్జెట్ కేటాయించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి వంటి అనేక విజ్ఞప్తులు చేసిన ఏఒక్కటీ పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజలకు తెలిపేందుకే ఈరోజు కాంగ్రెస్ పార్టీ రోడ్డు ఎక్కిందని అన్నారు. పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయంలో తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. తెలంగాణ నుండి 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నా అలాగే కేంద్ర ప్రభుత్వం లో మంత్రులుగా ఇద్దరు ప్రాతినిధ్య వహిస్తూ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌కి తెలంగాణమీద ప్రేమఉంటే సిగ్గుతో తలవంచుకొని రాష్టానికి జరుగుతున్న అన్యాయానికి నిరసనగా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, జిల్లాముఖ్య నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, డీసీసీ కమిటీ, అన్ని మండలాలపార్టీ అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, పాక్స్ చైర్మన్ పాలకమండలి, తాజామాజీ జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసి, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, మహిళాకాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, కిసాన్ కాంగ్రెస్, మైనార్టీ సెల్, సేవాదళ్, కోఆర్డినేటర్‌లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ, పట్టణ వార్డుఅధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించాలి

## కిసాన్‌మేళా, వ్యవసాయ ప్రదర్శన

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. కేంద్రీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 5న బుధవారం ఉదయం 10గంటలకు జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామంలో కిసాన్‌మేళా, వ్యవసాయ ప్రదర్శనను నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం జిల్లాలోని కలెక్టర్‌క్యాంపు కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఏరువాక కేంద్రం, ప్రధానశాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్, రైతు మహేందర్‌రెడ్డి సంయుక్తంగా కలిసి ఈకిసాన్‌మేళా, వ్యవసాయ



క్షేత్రప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాను వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ఈకిసాన్ మేళాలో రైతులకు సంబంధించిన వ్యవసాయ పనిముట్లను, విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను, నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని ప్రదర్శనరూపంలో ఏర్పాటు చేస్తున్నామని, ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని రైతులు రానున్నారని, ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు, రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యవసాయ శాఖ, ఉద్యాన, మత్స్యశాఖ అధికారులు, వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు పాల్గొంటారని, అలాగే వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీంతో రైతుల సందేహాలను, సమస్యలను ప్రధాన శాస్త్రవేత్తలు నివృత్తి చేయనున్నట్లు వెల్లడించారు. పంటల వారీగా వరి, మొక్కజొన్న, అపరాలు (పప్పు దినుసులు), పత్తి, మొదలగు పంటల్లో అధిక దిగుబడిని సాధించేందుకు పాటించాల్సిన మెలకువలను ప్రధాన శాస్త్రవేత్తలు తెలియజేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులందరూ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే మరిన్ని వివరాలకు 9989623815 ఈ నంబర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తిచేశారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఏరువాక కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్ పర్యవేక్షణలో వారి సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా. యాకాద్రి, సహపరిశోధన సంచాలకులు డా.ఆర్.ఉమారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

# అరూరి రమేష్‌ను పరామర్శించిన డాక్టర్ రాజయ్య

*జఫర్‌గడ్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

జఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో వర్ధన్నపేట మాజీఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ మరణించగా తెలంగాణ రాష్ట్ర మాజీ తొలిఉప ముఖ్యమంత్రివర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఉప్పుగల్‌కు వెళ్ళి మరణించిన వెంకటమ్మ పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అజంజాహి మిల్లు భూముల కబ్జాపై మావోయిస్టు పార్టీ కన్నెర్ర

## తప్పుడు పత్రాలతో కార్మికులను మోసం చేసి న ఓం నమఃశివాయ, గొట్టేముక్కుల నరేందర్ లపై ఫైర్

## వస్త్ర పరిశ్రమకు చెందిన భూములపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

## సోమవారం లేఖ విడుదల చేసిన మావోయిస్టు పార్టీ

వరంగల్ క్రైమ్, ప్రభాత వా

వరంగల్ లోని ఎంతో విలువైన అజం జాహి మిల్లు భూములపై రాష్ట్ర మావోయిస్టు పార్టీ దృష్టి సారించి సోమవారం ఒక లేఖ విడుదల చేయడం వరంగల్ లో కలకలం రేపింది. ఆ లేఖతో భూమిని కబ్జా చేసిన వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది అజంజాహి మిల్లు భూముల కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారని, న్యాయబద్ధంగా ఆ భూమి కార్మికులకే చెందాలని మావోయిస్టు పార్టీ స్పష్టం చేసింది. ఈ మేరకు జయశంకర్, మహబూబాబాద్, వరంగల్ 2, పెద్దపల్లి జిల్లాల డివిజన్ కార్యదర్శి వెంకటేష్ పేరుతో లేఖ విడుదల చేశారు. లేఖ లోని ప్రధానాంశాలు.. వస్త్ర పరిశ్రమకు చెందిన భూములపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి. ప్రస్తుత స్థలంలో కార్మికుల భావన నిర్మించి ఇవ్వాలి. భూములపై పూర్తి హక్కు కార్మికులకు లేదా వారి కుటుంబాలకు దక్కేవరకు ప్రజలు వీరో చిత పోరాటాలు చేపట్టాలి. ప్రజలు పత్రికా మిత్రులు మేధావులు ప్రజాస్వామిక వాదులు కార్మికుల పోరాటాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని పిలుపు. వరంగల్ నగరంలో ఏడు దశాబ్దాల క్రితం అజామ్ జాహి వస్త్ర పరిశ్రమలు నిజాం కాలంలో స్థాపించారని ఈ పరిశ్రమలపై ఆధారపడి వేలాది మంది కార్మికులు జీవిస్తున్న తరుణంలో 1991లో నూతన ఆర్థిక విధానాల పేరుతో ప్రభుత్వాలు వస్త్ర పరిశ్రమను ఒక పథకం ప్రకారం నిర్లక్ష్యం చేస్తూ దివాలా తీసేలా చేశారని 451 మంది కార్మికులను బలవంతంగా విఆర్ఎస్ ఇచ్చి 2002లో మిల్లును మూసి వేయించారని అప్పటినుండి కార్మికులు తిరిగి పరిశ్రమను స్థాపించాలని పోరాడుతూనే ఉన్నారు కార్మికుల పోరాటాన్ని పెడచెవిన పెట్టి 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం కుడా సంస్థకు 117 ఎకరాల 20 గుంటలు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ కు 65 ఎకరాలు ,రాంకీ హండ్లూమ్ కార్పొరేషన్ సంస్థకు 30 ఎకరాలు కట్టబెట్టారని తెలిపారు. ఆ సంస్థలు కార్మికుల ప్రయోజనం కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు


భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
జయశంకర్-మహబూబాబాద్-వరంగల్(2)-పెద్దపల్లి (JMWP)
డివిజన్ కమిటీ

అమ్మడంతో కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన 226 ఇక్కడ భూమిపై న్యాయబద్ధంగా కార్మికులకు హక్కు ఉండాలని ఏళ్ల తరబడి ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఆ భూమిని కార్మికులకు ఇవ్వకుండా కార్పొరేషన్ సంస్థలకు వేలం వేశారని కార్పొరేషన్ సంస్థలకు అమ్మగా మిగిలిన భూములను దోపిడీ వర్గాలు రాజకీయ నాయకులు తమ మంది మార్బలంతో వ్యాపార ప్రయోజనాల కోసం కొద్దిమంది కార్మిక నాయకుల మద్దతుతో ప్రముఖ వస్త్ర వ్యాపారి ఓం నమశ్శివాయ, కొట్టేముక్కల నరేందర్ లాంటి కబ్జాదారులు సంబంధిత భూములను కబ్జా చేశారని కబ్జా పెట్టిన భూములలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టి వాటిని అమ్ముకొని కోట్లు సంపాదిస్తున్నారని మిల్లు కార్మికులంతా రక్తాన్ని చెమటగా మార్చి పైసా పైసా కూడబెట్టుకుని వారి కష్టసుఖాలలో ఉపయోగపడుతుందనుకు న్న భూమి పక్కదారి పట్టడంతో అందరూ హక్కుల కోసం పోరాడటానికి వెంకట్రామా థియేటర్ సమీపాన ఉన్న 12 గంటల భూమిని కొనుగోలు చేసి కార్మిక భవన నిర్మించుకున్నారని భూముల వ్యవహారం ఇంకా కోట్ల ఉన్నప్పటికీ దానికి సంబంధించిన నియమాలను పట్టించుకోకుండా హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వరంగల్ కు చెందిన సుద్దాల నాగరాజులు తప్పుడు పుత్రాల సృష్టించి ఓం నమశ్శివాయకు అక్రమంగా అమ్ముకున్నారని వారి అండతో ఓం నమశివాయ అనే వస్త్ర వ్యాపారి కార్మికుల కార్యాలయాన్ని అన్యాయంగా కూల్చేశచేశాడని గతంలో నరేందర్ ఓం నమశివాయ కార్మికుల భవనాన్ని భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేసినప్పుడు చిక్కుడు ప్రభాకర్ కార్మికుల తరఫున కోర్టులో కేసు వేసి భవనాన్ని భూములలో జోక్యం చేసుకునే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బోర్డు పెట్టించాడని అజం జాహీ మిల్లును తెరిపించాలని కార్మికుల పక్షాన నిలిచి కార్మిక ఉద్యమాలను నాయకత్వం వహించిన చిక్కుడు ప్రభాకర్ కార్మికులను మోసం చేసి దోపిడీ వర్గాల పక్షాన నిలబడుతున్నాడని కార్మిక భవనంతో పాటు విలువైన భూములు అన్ని కార్మికులకే చెందాలని డిమాండ్ చేశారు.




# పోలీసు క్రీడా ప్రతిభావంతులకు సముచిత స్థానం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం



అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహయ సహకారాలను అందజేయడం జరుగుతుందని. ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య,పార్థసారధి, సురేంద్ర, మధుసూధన్,అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్,శ్రీనివాస్,శ్రీధర్ పాల్గోన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి ని గెలిపించండి

## టీఎస్ యుటిఎఫ్, టి పి టి ఎఫ్

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

ఈనెల 27న జరిగే నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ని మరోసారి గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చావా రవి ,వెంకట్ మరియు టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి పిలుపునిచ్చారు. .సోమవారం సాయంత్రం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్, టి పి టి ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు చావా రవి ,వెంకట్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా 2019 నుంచి గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ సమస్యలపై శాసనమండలిలో గళం ఎత్తుతూ అనేక సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారని అన్నారు. ప్రశ్నించే గొంతుకగా పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తించిన కూడా శాసనమండలిలో ఏనాడు కూడా బెదరకుండా అన్ని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారని అన్నారు. నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న కాలంలోనే బదిలీలు ,పదోన్నతులు పండిట్, పీఈటీల అప్గ్రేడేషన్, మోడల్ స్కూల్ కేజీబీవీ ఉపాధ్యాయులకు బదిలీలు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ,కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి కూడా 30 ఫిట్మెంట్ సాధనలో నర్సిరెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల ఉపాధ్యాయ సమస్యలు ఎప్పటికప్పుడు శాసనమండలిలో ప్రస్తావిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నర్సిరెడ్డి ఎంతో కృషి చేశారని .వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాధ్యాయులకు పిఆర్సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నర్సిరెడ్డి ని టిపిటిఎఫ్ బలపరుస్తుందని అన్నారు. నర్సిరెడ్డి గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న కరువు భత్యాలను ప్రకటించాలని ,పి ఆర్ సి కమిటీ నివేదికను వెంటనే తెచ్చుకొని అమలు చేయాలని అన్నారు .రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ భత్యాలు రాకపోయేసరికి ఉపాధ్యాయులు ఆందోళనతో ఉన్నారని అన్నారు. పదవి విరమణ వయస్సును ప్రభుత్వం పెంచకుండా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కేకే సోమశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆసనాల శ్రీనివాస్, యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శ్రీధర్ కుమార్ లోడి ,ప్రభుత్వ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వసూకుల శ్రీనివాస్ , టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి ,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తిని శ్రీ రామాంజనేయులు గుడిశాల సత్యనారాయణ ,టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు పెండెం రాజు తాటికాయల కుమార్ సి సుజన్ ప్రసాదరావు జిల్లా కార్యదర్శులు ఏం ఏ రావు జిల్లా కార్యదర్శి గుండు కర్ణాకర్, రమేష్ ఏ మోజెస్ సదానందం ఇంకా జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు




# బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష...

## యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, శనిగరపు సాహు.

.ప్రభాత వార్త ఎలుకతుర్తి

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సాహు.. మాట్లాడుతూ, తెలంగాణ పైన కేంద్రం విద్వేషం చూపుతుందనీ బీజేపీ ఎంపీ లలో తెలంగాణ దీవితి ఉంటే ఇప్పటికైనా గొంతు ఎత్తాలి అని అన్నారు, కేంద్రాన్ని పదేళ్లు నిధులు తే లేదని ఇన్నాళ్లు చెప్పుకొచ్చారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర క్యాబినెట్ మినిస్టర్లు అయి ఉండి తెలంగాణకు బడ్జెట్ గాడిద గుడ్డు తెచ్చిన వీరిని అభివృద్ధి నిరోధకులుగా బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ బడ్జెట్ కు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్నం. పీఎం మోడీ తెలంగాణ అభివృద్ధి సంక్షేమం శూన్యం కిషన్ రెడ్డి బండి సంజూలను జిల్లా కేంద్రాల్లో మండల కేంద్రాల్లో తెలంగాణ యువత నిరసనలు తెలుపాలని సందర్భంగా అన్నారు వారు పదవులకు



రాజీనామా చేసి తెలంగాణ ప్రజల రుణం . ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం చూపిస్తున్న వివక్షకు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్‌మోడల్ స్కూల్‌లో వసంతపంచమి వేడుకలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*
జనగామ పట్టణంలోని గౌతమ్‌మోడల్ స్కూల్‌లో సోమవారం వసంతపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




తల్లిదండ్రులతోపాటు విద్యార్థులు పాల్గొని అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ శ్రీమోతే సురేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అహ్మద్‌పాషా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ జిల్లా బాధ్యులు, డాక్టర్ శ్రీమోహన్ కృష్ణభార్గవ్, పురోహితులు రాజేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొని వసంత పంచమి విశిష్టత తెలియజేస్తూ విద్యార్థుల అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, తల్లిదండ్రుల బాధ్యతలను తెలియజేశారు.

## జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టీకల్ పరీక్షలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*
జనగామ జిల్లాలో సోమవారం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నేడు మొదటి స్పెల్ లో జిల్లాలో11 ప్రాక్టికల్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. కాగా, మొదటిసెషన్‌లో భాగంగా సోమవారం జనరల్ అండ్ ఒకేషనల్ పరీక్షలకు 1206మంది విద్యార్థులకు గాను 1102మంది విద్యార్థులు హాజరు కాగా, 104మంది విద్యార్థులు గైరాజరయ్యారని తెలిపారు. అలాగే రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ పరీక్షలకు 1086మంది విద్యార్థులకు గాను 1043మంది హాజరు కాగా, 43మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. వివిధ పరీక్షా కేంద్రాలను డీఐఈవో జితేందర్‌రెడ్డి తనిఖీలు చేయగా, ఫ్లయింగ్ స్క్వాడ్ పాలకుర్తి, కొడకండ్ల పరీక్షకేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు. అలాగే స్టేషన్‌ఘన్పూర్‌తోపాటు వివిధ కళాశాలలో డెక్ సభ్యులు తనిఖీలు నిర్వహించినట్లు తెలియచేశారు.

## ఆలయ అభివృద్ధికి రూ.10వేల విరాళం

*నర్మెట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*
నర్మెట మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతిపురాతనమైన శివాలయం పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. శివాలయం పునః నిర్మాణంకోసం గంగ నరసింహారెడ్డి ఆధ్వర్యంలోని ఆలయ కమిటీ భక్తులతో కలిసి 75లక్షల



రూపాయలు అంచనా వ్యయంతో ఆలయ పునః నిర్మాణం పనులను చేపట్టారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి గాను రెడ్డిసహకార పొదుపు సంఘం తూర్పుబజారు కాపులు రూ.80వేల,116లు, అదేవిధంగా చిరా అనిత-మహిపాల్‌రెడ్డి దంపతులు రూ.10వేల116లు సోమవారం ఆలయాభివృద్ధి కమిటీకి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మ హనుమారెడ్డి, వెంకట్రెడ్డి, ఇమ్మడిగాలిరెడ్డి, పాతూరు సాయిరెడ్డి, బండి వీరారెడ్డి, లింగారెడ్డి, రాజిరెడ్డి మోహన్ రెడ్డి, పోలు ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గురువారెడ్డి, చంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి, శేఖర్, జంగిటి అంజయ్య, కొండ బాలయ్య, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, కన్నబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీరనిఅన్యాయం

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*
బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు బాల్‌రెడ్డి సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర మంత్రులు ఉండే తెలంగాణకు బడ్జెట్‌లో సాధించింది ఏమీలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి,



మంత్రులు తెలంగాణ గురించి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని మొరపెట్టుకున్నా కేంద్రప్రభుత్వం మొద్దు నిద్ర వహించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని, ఇద్దరు కేంద్రమంత్రుల ఉండి కూడా రాష్ట్రానికి నిధులను రాబట్టడంలో విఫలయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో 8మంది బాజపా ఎంపీలను గెలిపిస్తే కూడా వారు కూడా నిధులను తీసుకురావడంలో విఫలయ్యారన్నారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఒక రూపాయి వసూలు చేస్తే తిరిగి తెలంగాణకు 40పైసలు ఇస్తున్న భాజపా ప్రభుత్వం బడ్జెట్‌లో కూడా అన్యాయం చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి అనేక నివేదికల ద్వారా నిధులు కేటాయించాలని, విభజన హామీలు నెరవేర్చాలని తెలిపినా కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కక్ష కట్టి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో కొడవటూరు సిద్దేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, సిద్దేశ్వరస్వామి దేవస్థానం డైరెక్టర్ ఇమ్మడి తిరుపతిరెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, పట్టణా అధ్యక్షుడు మహాత్మచారి, నాయకులు గంగం బుచ్చిరెడ్డి,బండారం క్రాంతి, చిక్కుడు మల్లేషం, కృష్ణ, నీల రమేష్, మేకల ఉపేందర్‌రెడ్డి, బాల్నే రాజేష్, దాచేపల్లి రాజయ్య, అఖిల్, అభి తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చిన్నచూపు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*
కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో చిన్నచూపు ధోరణి పట్ల టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడ్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలపై సమానత్వ భావాన్ని మరిచి తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో చిన్నచూపు చూడటంపట్ల వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోనాసి క్రాంతికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మసాన్ పల్లి లింగాజీ, గాదె మహేందర్‌రెడ్డి, మేకలనరేందర్, నామాల బుచ్చయ్య గౌడ్, మండలనాయకులు కొలిపాక మల్లేష్, మహమ్మద్ ఇబ్రహీం పాషా, లోనే శ్రవణ్, గొరిగే రవి, హుస్సేన్, మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, వడ్లకొండ శివప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ బీమలపాటి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి రవి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ భాష మియా, మడికంటి మధు, ఆరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## నేటినుంచి సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరం

*జనగామ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*
జిల్లాలోని దివ్యాంగులకు, వయోవృద్ధులకు అలింకో, హైదరాబాద్ వారి సహకారంతో సహాయ ఉపకరణముల ఎంపిక శిబిరములు ఈనెల 4వతేదీ నుండి 6వతేదీ వరకు సహాయ ఉపకారణముల కొరకు ఎంపిక శిబిరంను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంను దివ్యాంగుల, వయోవృద్ధులు వినియోగించుకోవాలని, శిబిరాలనుఈనెల 4వ తేదీన స్టేషన్‌ఘనపూర్‌లో స్టేషన్‌ఘనపూర్, జఫర్గఢ్, చిల్పూర్, రఘునాథ్‌పల్లి మండలాల రైతువేదికలో నిర్వహిస్తున్నట్లు దివ్యంగులు, వయోవృద్ధులు మాత్రమే అర్హులని తెలిపారు. అలాగే ఈనెల5వ తేదీన రైతు వేదిక, ముత్తారం గ్రామం పాలకుర్తి మండలంలో నందు పాలకుర్తి, దేవరుప్పుల, కొండకండ్ల మండలాల దివ్యంగులు, వయోవృద్ధులు మాత్రమే అర్హులని, ఈనెల6వ తేదీన రూమ్ నెంబర్6 సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము (జిల్లా కలెక్టర్ కార్యాలయం), సూర్యాపేట రోడ్డు జనగామ జిల్లా నందు జనగాంరూరల్, జనగాం మునిసిపాలిటీ, లింగాలఘనపూర్, తరిగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట మండలాల దివ్యంగులు, వయోవృద్ధులు మాత్రమే అర్హులు తెలిపారు. ఈ ఎంపిక, నమోదు శిబిరానికి అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ (40%), ఆదాయ ధ్రువీకరణపత్రం, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, యుడీఐడీ కార్డు (లేనివారు ఆన్‌లైన్‌సెంటర్‌లో అప్లయ్‌చేసిన రిసిప్ట్ తీసుకరావాలి), రెండుపాస్‌పోర్టు ఫోటోలతో హాజరు కావాలని, గత ఐదు సంవత్సరాలలో దివ్యాంగుల సంక్షేమశాఖ ద్వారా లబ్ధిపొందిన దివ్యాంగులు అర్హులు కారని పేర్కొన్నారు.ఈ ఎంపిక, నమోదు శిబిరానికి అర్హులైన వయోవృద్ధులు ఆధార్‌కార్డు లేదా జనన ధ్రువీకరణపత్రం, లబ్ధిదారు లేదా వారి సంరక్షకుని యొక్క నెలవారీ ఆదాయం గరిష్టంగా రూ. వరకు ఉన్నట్లు చూపే ఆదాయ రుజువు కాపీ రూ.15వేలు లేదా అంతకంటే తక్కువ లేదా. రేషన్‌కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో శిబిరానికి హాజరుకాగలరని తెలిపారు. ఈ శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులకు, వయోవృద్ధులను గుర్తించడం మాత్రమే జరుగుతుందని, గుర్తించిన అర్హులకు మరొక శిబిరం ద్వారా ముందుగా తెలియజేసి, సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్‌నాయకుల ఆర్థికసాయం

*జనగామ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*
జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన దేవరబోయిన సత్తయ్య ఇటీవల కాలంలో మరణించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం సత్తయ్య ఇంటికి వెళ్లి ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తంచేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.16వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బండ్రు సిద్దులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు అంబాల ఆంజనేయులు, రేపాల కోటేశ్వరరావు, ఎంబరి హన్మంతరావు ఆత్మకూరి స్వామి, దేవరబోయిన బాలరాజు, అంబాల సంపత్, గొలుసుల దుర్గాచలం, ఎంటుక ఆంజనేయులు, ఆత్మకూరి బాల నరసయ్య, బుర్రి మహేందర్, మానెగాల్ల అబ్బులు, దేవరబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొని బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందచేశారు.



## ఆర్థికసాయం అందించిన పోతుల రాములు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*
మృతుడి కుటుంబానికి పోతులరాములు యాదవ్ ఆర్థిక సహాయం అందించారు. సోమవారం మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన పెరుమండ్ల లింగయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సోమవారం పోతుల రాములు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.5వేలు అందించారు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు రామచంద్రం, బుడిగెవన్నరి నర్సింలు, కోక్కలకొండ బాబు, పెరుమాండ్ల గోపీనాథ్, తాళ్లపల్లిబాబు, నల్ల మహేందర్, గడ్డంఅచ్చయ్య, జంధ్యాల ఉమేష్, పెరమండ్ల నర్సింహులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్టాఫ్‌నర్సు సబిత, జ్యోతి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## దళితుడి ఇంటి నిర్మాణం అడ్డుకోవడం సరికాదు

**-ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రతినిధి కళ్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ**

*దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

చట్టబద్ధంగా దళితుడు ఇంటినిర్మాణం చేపడుతుంటే అగ్ర కులానికి చెందిన వ్యక్తి అడ్డుకోవడం ఏమాత్రం సరైంది కాదని ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కళ్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. సోమవారం ఆయన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పి నిజనిర్ధారణ బృందం సభ్యులతో కలిసి భూమిని పరిశీలించిన అనంతరం



ఆయన మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన అక్కపల్లి స్వామి అనే వ్యక్తి గిర్నిబావి సెంటర్లో ఒక ప్రైవేటు వెంచర్లో న్యాయబద్ధంగా ఇంటి నిర్మాణం పనులను చేపడుతున్న క్రమంలో ఆ ఇంటి నిర్మాణం పక్కనే ఉన్న అగ్రకులానికి చెందిన ఓ వ్యక్తి అసత్య ప్రచారాలు చేస్తూ ఇంటి నిర్మాణం అడ్డుకోవాలని యత్నించడం ఏమాత్రం సరైంది కాదని, దళితుడిపై అక్రమంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నిజ నిర్ధారణ కమిటీ బృందం నాయకులు శ్రీధర్, కొలగాని రవి, వసంత్ గోవర్ధన్, రమేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పార్క్ టెక్నో పాఠశాలలో వసంతపంచమి పూజలు

*దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

మండల కేంద్రం స్పార్క్‌టెక్నో పాఠశాలలో సోమవారం వసంత పంచమి సరస్వతి పూజ అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. విద్యార్థులు అక్షరభ్యాసం నిర్వహించారు. పాఠశాలలో బ్రాహ్మణుల చేత పూజ నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పోతరాజు రవి, ప్రిన్సిపాల్ పోతరాజు అనిత, ఉపాధ్యాయులు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల మహాసంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

ఫిబ్రవరి 7వ తేదిన జరిగే మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని సీనిగేయ రచయిత, కళానాయకుల స్టేట్ కోఆర్డినేటర్ మిట్టపల్లి సురేందర్ అన్నారు. పట్టణంలోని వాసవి కళ్యాణమండలపంలో సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పి) వరంగల్ జిల్లా అధ్యక్షులు



దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అధ్యక్షతన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాన్యశ్రీ, పద్మశ్రీ, మందకృష్ణమాదిగ సారథ్యంలో ఈ నెల 7వ తేదిన హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వేల గుంతుల కార్యక్రమాన్ని మాదిగ సమాజం, అనగారిన వర్గాల బిడ్డలందరు, వివిధ కులాల వాయిద్యాలను సంకనేసుకొని హైదరాబాద్‌కు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు పుల్ల శ్రీనివాస్, ఎంఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు దళితరత్న కళ్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొడారి రవి, ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, అడ్వకేట్ బొట్ల పవన్, ఎంఆర్‌పిఎస్ దుగ్గొండి మండల అధ్యక్షుడు మామునూరి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు కొలగాని రవి, దుగ్గొండి టౌన్ అధ్యక్షులు పర్లపల్లి యుగేందర్, సీనియర్ నాయకులు బొట్ల ప్రతాప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు నల్లబెల్లి మేఘం, జెర్రిపోతుల వెంకటేశ్వర్లు, నాగరాజు, కృష్ణ, మాదాసి బాబు, మాధవి, స్వప్న, రవీందర్, సునీల్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

*దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన పెసరు గంగాదర్



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. సోమవారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను నిలిపివేయాలని నోటీసులు

*నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

రాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై మండల పంచాయతీ ఆఫీసర్ టి.రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి బి.సాయిరాం నోటీసులు అందించారు. ఈ సందర్భంలో మండల పంచాయతీ అధికారి టి.రామ్మోహన్ మాట్లాడుతూ రాజుపేట గ్రామపంచాయతీ ఏజెన్సీ గ్రామమని ఇట్టి గ్రామంలో పిస నిబంధనలు వర్తిసాయని, ఇట్టి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,**

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లపంపిణి చేసిన స్వచ్ఛంద సంస్థల సభ్యులు

*నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

స్వచ్ఛంద సమాఖ్య అధ్యక్షుడు, ప్రతిభ వినియోగదారుల జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్ జన్మదినం సందర్భంగా స్వచ్ఛంద సంస్థల సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెడికల్ కాలేజి సూపరిండెంట్



డా.కిషన్, ఆర్ఎంవో, డా.విరీన్, స్వచ్ఛంద సంస్థల మహిళా సంఘాల నాయకులతో కలిసి ఆసుపత్రి పేషెంట్లకు పండ్ల పంపిణి చేశారు. సందర్భంగా డా.కిషన్, డా.విరీన్‌లు మాట్లాడుతూ సుదర్శన్ గత 30 సంవత్సరాల నుండి విద్య, వైద్యం రైతు మహిళా సంఘాలను చైతన్య పరుస్తూ ఉచితంగా ఎన్నో సేవలు అందిస్తున్నారని ఇక ముందు కూడా అలాగే కొనసాగాలని కోరారు. త్వరలో సంజీవని అనాధ ఆశ్రమంలో ఆ సంస్థ నిర్వాహకులు, డా.మోహన్‌రావు, వినోదలతో కలిసి విద్యార్థులకు కూడా పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం, పిడి నాడెం సాంబయ్య, యస్ ప్రమోద్, వెంకట్‌రామ్, నర్సయ్య, నైపుణ్య శిక్షకురాలు నాడెం లక్ష్మి, పి.అన్నపూర్ణ, గిరగాని శ్వేత, షరీఫా, సిహెచ్ జయ, ఆసుపత్రి సిబ్బంది, అనాధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ బోనస్ అందరికి వర్తింపచేయాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

రైతు రుణమాఫీ బోసన్ అందరికి వర్తింప చేయాలని మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు రుణమాఫీ అని చెప్పి కొందరి రైతులకే చేసిందని రూ.42 వేల కోట్లు రుణమాఫీ అని చెప్పి కొందరి రైతులకే చేసిందని, రూ.42 వేల కోట్లు రుణమాఫీ చేసేది ఉండగా కేవలం రూ.18వేల కోట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే మిగిలిన రైతులందరికి రునమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం వారి ధాన్యం బోనస్ ఇస్తామని చెప్పి కొందరికి మాత్రమే బోనస్ డబ్బులు వేశారని మిగిలిని రైతులకు వెంటనే బోనస్ డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, కోమల్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, లకిడె రాజేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.



# తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

**తెలంగాణ ప్రజలు**

**బిజెపిని క్షమించరు**

**భూపాలపల్లిలో జరిగిన**

**నిరసన ధర్నాలో ఎమ్మెల్యే గండ్ర**

**సత్యనారాయణ రావు**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ ప్రజలు బిజెపిని ఇక ఇప్పటికీ క్షమించరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు జరిగిన తీవ్ర అన్యాయానికి నిరసనగా ఈరోజు సోమవారం రోజున భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లల్లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో



ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొన్నారు. భూపాలపల్లి లో జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూపాలపల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. కొద్దిసేపు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు. ఈ సందర్భంగా చేపట్టిన నిరసన ధర్నాలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీ య ప్రయోజనాలకే ఈ బడ్జెట్ కేటయించి నట్టు ఉందని విమర్శించారు. దేశ బడ్జెట్ బీహార్ ఎన్నికల కోసమే అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండి కూడా, తెలంగాణకు పెద్ద గాడిద గుడ్డు తీసుకొచ్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తెలంగాణకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమాలల్లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గోరికొత్తపల్లిలో మండల పరిషత్ కార్యాలయం ప్రారంభం

**పదవి బాధ్యతల స్వీకరించిన ఎంపీడీవో**

గోరికొత్తపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో తాత్కాలిక భవనంలో అధికారులు మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఎంపీడీవోగా రేగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ గా పనిచేస్తున్న రాం ప్రసాద్ పదవి బాధ్యతలు చేపట్టారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రాంప్రసాద్ ను పంచాయతీ కార్యదర్శులు, కారో బార్లు శాలువాతో సన్మానించారు. రేగొండ ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, కారో బార్లు తదితరులు పాల్గొన్నారు.

## కాన్సర్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

**న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి,**

**జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

మారుతున్న జీవన శైలి, అలవాట్లు క్యాన్సర్ వ్యాధికి కారణం అవుతున్నాయని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం వలన, పొగాకు సిగరెట్లు తాగడం వలన కాన్సర్ వస్తుందని అన్నారు. కొన్ని క్యాన్సర్లలో లక్షణాలను కూడా గుర్తించడం వీలుకాదని తెలిపారు. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రోహిణి, ఏ.ఎన్ఎం లు, ఆశ వర్కర్లు, పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న ఓ బ్లాక్ మెయిలర్

**విలేకరుల సమావేశంలో రెడ్డి పరపతి సంఘం**

**జిల్లా మాజీ అధ్యక్షుడు బిల్లా రాజిరెడ్డి.**

**టౌన్ ఉపాధ్యక్షుడు గోలి దామోదర్ రెడ్డి**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*



జర్నలిజం పేరుతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ ఆదివారం హన్మకొండలో జరిగిన బీసీ గర్జనలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ, అత్యధిక జనాభా బీసీలమే ఉన్నామంటూ తమ రెడ్డి బిడ్డలను అగౌరవపరిచి, అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ వాడిన తీన్మార్ మల్లన్న గత చరిత్ర ఏంటో తమ రెడ్డి కులస్తులకు తెలుసని రెడ్డి పరపతి సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు బిల్ల రాజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం టౌన్ ఉపాధ్యక్షుడు గోలి దామోదర్ రెడ్డిలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిల్ల రాజిరెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న జర్నలిజం పేరిట అనేక ఆకృత్యాలు చేశాడని, కోసం ప్రాకులాడి, ఏ పార్టీ అధికారం ఉంటే, ఆ పార్టీ నేతలకు వంత పాడుతూ కొంతమంది విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి అమాయకులైన బీసీలను ప్రలోభాలకు గురి చేసుకుంటూ మోసపూరితమైన మాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్న నీచమైన సంస్కృతి తీన్మార్ మల్లన్నదని మండిపడ్డారు. జర్నలిజం పేరుతో బ్లాక్ మెయిల్ వ్యవస్థకు తెరలైపి, అనేక సంవత్సరాలుగా రాజకీయ రంగంలో ఉండి, ఎంతమంది బీసీలకు న్యాయం చేసావో తెలియజేయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న కొంతమంది విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి బీసీలను మోసం చేయడానికి, కొత్తగా బీసీ రాగమెత్తాడని ఎద్దేవ చేశారు. బీసీకి అన్యాయం జరిగిందని తీన్మార్ మల్లన్న వద్దకు పోతే నీవు చేసిన అరాచక పనులు కూడ పూర్తిస్థాయిలో తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ఏకవచనంతో మాట్లాడి నీవు పెద్ద నాయకుడినై సమాజాన్ని ఉద్ధరిస్తానని మాటలు చెప్తున్నావు, నీ మోసపూరిత వాగ్దానాలన్ని రాష్ట్ర ప్రజలకు తెలుసని, ఇప్పటికే తమ రెడ్డి బిడ్డలను తక్కువ చేసి మాట్లాడావు. ఇకనైనా తమ రెడ్డి బిడ్డలను, రాజకీయ నాయకులను కించపరిచే విధంగా మాట్లాడినట్లయితే తీన్మార్ మల్లన్నకు రాబోయే రోజుల్లో తప్పకుండా తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు తుమ్మేటి రామ్ రెడ్డి, కామెడీ మోహన్ రెడ్డి, పాడి మహేందర్ రెడ్డి, పాడి బుచ్చిరెడ్డి, లింగాల రమణారెడ్డి, బుద్దిరెడ్డి మధుకర్ రెడ్డి, రఘునాథరెడ్డి, పోలాల రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

జయశంకర్ వార్త

## బిట్స్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

*భూపాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*



స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ యందు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌరవ తల్లిదండ్రులు తమ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా అందరికీ వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ తల్లిదండ్రులందరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టినరోజు అని, ఈరోజు అమ్మవారిని సేవిస్తే ఆమె యొక్క కృపా కటాక్షాలు మన మీద ఎల్లవేళలా ఉంటాయని, నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఈరోజు అక్షరాభ్యాసం చేయించుకుంటే చాలా శ్రేష్టమని అందుకే ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున తల్లిదండ్రులు రావడం ఎంతో సంతోషకరమని, వారి యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా మా పాఠశాల పిల్లల పైన ఉండాలని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మరియు వచ్చే విద్యా సంవత్సరం 10వ తరగతి లోకి అడుగుపెడుతున్న విద్యార్థులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజారి గారి యొక్క ఆశీర్వచనాలు తీసుకున్నారు. అలాగే ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పర్వదినం రోజున వారి తల్లిదండ్రులకు సన్మానం చేసి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గౌరవ తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు జిల్లా అధ్యక్షులు నిశీధర్ రెడ్డికి సన్మానం

*రేగొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

మండల కేంద్రానికి చెందిన ఏడునుతుల నిషిదర్ రెడ్డి రెండవసారి బిజెపి జిల్లా అధ్యక్షుడు గా నియమితులైన సందర్భంగా బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి ఇంటి వరకు ర్యాలీ నిర్వహించి, టపాసులు కాల్చారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన నిశిధర్ రెడ్డికి శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. బిజెపి శ్రేణులు రెండవసారి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన నిషధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నిశీధర్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, మాజీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, నాయకులు మోతుకుపల్లి బుచ్చిరెడ్డి, కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, సూదాటి వేణు రావు, సురుగురి రాజేందర్ రెడ్డి, అన్నారపు రమణారెడ్డి, సాదు దేవేందర్, నుదర బోయిన విష్ణు, బోట్ల సుమన్, కౌడగాని రాకేష్, ఎర్రబాటి శివ, తూముల రమేష్, చల్ల విక్రమ్, మేకల సాంబ రెడ్డి, గువ్వ సురేష్, మోటం నరేష్, దయ్యాల కిరణ్, నేరెళ్ల శంకర్ పాల్గొన్నారు.



# జిల్లా పోలీసులకు పతకాల పంట

**-పోలీస్ క్రీడాకారులను అభినందించిన**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**



*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*
తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025లో పథకాలు సాదించిన జిల్లా పోలీస్ క్రీడాకారులను జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 28 నుండి ఫిబ్రవరి 1వరకు జరిగిన క్రీడా సమరంలో మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు స్వర్ణం-4, రజితం-4, కాంస్యం-4 పథకాలు సాదించినట్లు తెలిపారు. నేషనల్ సెలెక్ట్ అయిన వారు అక్కడ కూడా ప్రతిభ కనబర్చి పథకాలు సాదించాలన్నారు. క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్పూర్తిని పెంపొందించుటలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, క్రీఢలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరం అన్నారు. క్రీడాస్పూర్తి పోలీసుల మద్య ఐక్యతను పెంపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించేలా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పిలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, ఆర్.ఐలు భాస్కర్, అనిల్, ఆర్.ఎస్సై శేఖర్, సునందా, సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఆదివాసి గిరిజన శిక్షణ తరగతులకు పేర్లు నమోదు చేసుకోవాలి

**-టిపిసిసి రాష్ట్ర ఎస్టిసెల్ కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*



వరంగల్ జిల్లాలో టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆదేశాలతో జరుగబోయే ఆదివాసి శిక్షణ తరగతులకు కాంగ్రెస్ పార్టీ ఎస్టి విభాగానికి చెందిన వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తొర్రూరు, దంతాలపల్లి, వంగర, డోర్నకల్, సీరోలు, కురవి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టి విభాగ మండల చైర్మన్‌లు ఆయా మండలాల ఆదివాసి గిరిజన తెగలకు చెందిన ప్రతి మండలం నుండి ఐదారుగురి పేర్లను సెలెక్ట్ చేయాలని అందులో ప్రత్యేకంగా మహిళలకు స్థానం కల్పించేలా చూడాలన్నారు. శిక్షణ తరగతులు ఫిబ్రవరి నెలలో జరిగే అవకాశం ఉన్నందున త్వరితగతిన పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పేర్ల నమోదుకై వెంకట్‌నాయక్ సెల్:9705138943, బోడ రవినాయక్:9703313311నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## వెంకటేశ్వరస్వామి ప్రతిష్టాపన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*



మండలంలోని ముడుపుగల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్-ఉమ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థులు, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్టాపన వేడుకలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాపార్టీ నాయకులు, మార్కెట్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్‌కు అంతరాయం

*కురవి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*
కురవి మండలకేంద్రంలో ఈ రోజు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఉద్యోగులు తెలిపారు. 11కేవి లైన్‌లో గల చెట్లను తొలగించుటకు పెట్రోలు పంపు నుండి గ్రామ పంచాయతీ, ఎమ్మార్వో కార్యాలయం, ఖమ్మం రోడ్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సదరం స్లాట్స్ బుక్‌చేసుకోవాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ జిల్లాలో దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపుల ద్వారా నిర్వహించి అర్హత గల వారికి సదరం సర్టిఫికెట్ ఇచ్చుటకు గాను ఫిబ్రవరి నెలలో జరిగే సదరం క్యాంపులను నేడు మధ్యాహ్నం 12గంటలకు అన్ని మీసేవా సెంటర్లలో ప్రారంభం అవుతుందని అర్హతగల వారు స్లాట్స్ బుక్‌చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్నాక వారికి వచ్చిన తేదీలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హాజరుకావాలని తెలిపారు.

## మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన అభినవ్‌రెడ్డి

*మరిపెడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*



మండలంలోని వీరారం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కూరి మహేష్ తల్లి సుశీల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్‌రెడ్డి సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెంచ్చు అశోక్‌గౌడ్, గంధసిరి అంబరీష్, సుందర్‌గౌడ్, వీరారం గ్రామస్థులు మునేష్, నర్సయ్య, దుస్స నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకలు

*కురవి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*
వసంత పంచమిని పురస్కరించుకొని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో సోమవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడంతో వేద పండితులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యానారాయణ, సిబ్బంది రవి, సమ్మయ్య, జగన్, జితేందర్, అర్చకులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రామచంద్రపు యాకయ్యకు విప్లవ జోహార్లు

*బయ్యారం,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*



కామ్రేడ్ రామచంద్రపు యాకయ్య సోమవారం సాయంత్రం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ యాకయ్య మృతదేహంపై అరుణ పతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ యాకయ్య సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసిలో చేరి ప్రజా పోరాటాల్లో క్రియాశీల పాత్ర పోషించారన్నారు. వ్యవసాయ కూలీల రేట్ల పెంపు, పాలేర్ల వేతనాల పెంపుకై ముఖ్య భూమికను పోషించారన్నారు. పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా రాజీ లేకుండా పోరాడాడన్నారు. ఈ క్రమంలోనే అనేక పోలీస్ నిర్బంధాలు, తప్పుడు కేసులను భరిస్తూ మొక్కవోని ధైర్యంతో పార్టీలో పనిచేస్తూ పార్టీ నాయకత్వం నిర్వహించే పోరాటాల్లో క్రియాశీల పాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కమిటీ సభ్యులు రామచంద్రపు మురళి, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైద్రాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

*కురవి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*
ఈ నెల 7న హైద్రాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు, వేయి గొంతుకలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు వెంపటి శ్రీను మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం సంబందిత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిరియాల శ్రీనివాస్‌మాదిగ, పొలేపాక ఎల్లయ్య మాదిగ, మేడి ప్రశాంత్‌మాదిగ, దైద భద్రయ్యమాదిగ, కిన్నెర మల్లయ్యమాదిగలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బొల్లం అనిల్‌కుమార్‌మాదిగ, వెంకటేష్‌మాదిగ, వెంకన్నమాదిగ, సత్యంమాదిగ, భద్రయ్యమాదిగ, ఉప్పలయ్యమాదిగ, సైదులు మాదిగ, ఉదయ్, ప్రవీణ్, విజయ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు పేరం వీరస్వామి మద్ధతు తెలిపినట్లు చెప్పారు.



## కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలికి పరామర్శ

*మహబూబాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బాతుక స్వర్ణలత ఇటీవల హైద్రాబాద్‌లో గుండె సంబందిత శస్త్ర చికిత్స చేయించుకొని తిరిగి రాగా సోమవారం టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ కంబాలపల్లి గ్రామంలోని ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టిసెల్ చైర్మన్ శంకర్‌నాయక్, ఎస్.కె గఫూర్, కొత్త యుగంధర్‌రెడ్డిలు ఉన్నారు.

## మెటీరియల్ పంపిణీ

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:*
పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో ఫ్లైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మహిత జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, జాబ్ కాలెండర్ పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాడమి పుస్తకాలతో పాటు జీవితంలో నిలదొక్కుకోవాలంటే పోటీ పరీక్షల్లో విజయం సాదించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్తల అధినేత డాక్టర్ డోలి సత్యనారాయణ, ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కె.బి శంకర్, పారామెడికల్ ఇంచార్జ్ కృష్ణరావు, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ కె.ప్రసాద్, ముత్తయ్య, శేఖర్, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



తొర్రూరు,ఫిబ్రవరి 03,ప్రభాతవార్త

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ,మహిళ కమిటీల ఆధ్వర్యంలో భారీ కేక్‌లను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యేకు తల్వార్‌ను బహుకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై అభిమానంతో తొర్రూరులో నా జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్,జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి,పెదగాని సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షరాలు పింగిలి ఉష,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,విశ్వనాథ్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి,యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్,యూత్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్,పట్ట అధ్యక్షుడు మహేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు గుండాల నర్సయ్య,హనుమాండ్ల నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,ధరావత్ సోమన్న, గంజి ప్రసాద్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, నాగిరెడ్డి,సోమిరెడ్డి,భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి,శీలం హరిత,మాలోత్ సునీత, వెలుగు మహేశ్వరి, అనిత, ఉపేంద్ర, అభిరామ్, గిరిధర్,పరశురాములు,శ్రీనివాస్,దేవుడు,తాటికాయల రాణి, రమేష్ ,అశోక్, వెంకన్న, మేఘ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# యువత స్వశక్తితో రాణించాలి

## ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



యువత తాను ఇష్టపడి ఎంచుకున్న రంగంలో రాణించి మంచి ప్రయోజకులు కావాలని స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు అన్నారు.సోమవారం మండల కేంద్రానికి చెందిన యువకుడు భూర్గుల రజినికుమార్ ఏర్పాటు చేసుకున్న టీ..టిఫిన్ సెంటర్‌ను ఆయన పలువురు నాయకులు,యువకులు,గ్రామప్రజలు,పాస్టర్ రాజేందర్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఎచ్ వెంకటేశ్వర్లు, అశోద బాస్కర్, ఎరుమాండ్ల గుట్టయ్య,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,గడ్డం అరుణ్‌కుమార్, పులి వెంకన్న, మద్ది రాజేష్,వెన్నం క్రాంతి,గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, కారెం ప్రశాంత్, దాసరి ప్రకాష్,నర్సయ్య,చట్ల యాకయ్య, అర్ఎంపి వెంకటేశ్వర్లు, బత్తిని మల్లయ్య,సుశిల్ కుమార్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఆదరించి అవకాశం ఇవ్వండి

## దోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్

చిన్నగూడూరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన గునిగంటి కమలాకర్ అనగానే గుర్తుకు వచ్చేది ఆపదలో ఆదుకునే ఒక అన్నలాగా సహృదయ భావంతో చేసే సేవా కార్యక్రమాలు గుర్తొస్తాయి.విద్యార్ధి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని ఆ క్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్ధి విభాగం ద్వారా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, విద్యార్థులకు కమలాకర్ అన్నగా పేరు తెచ్చుకున్నాడు.తెలంగాణకు కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకం కావడంతో తెలంగాణ ఉద్యమం పట్ల మక్కువతో కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.తెలంగాణ ఉద్యమంలో అనేక ధర్నాలు,రాస్తారోకోలు చేస్తూ నిరంతరం శ్రమిస్తూ తెలంగాణ ఆకాంక్ష కోసం చురుకైన పాత్ర పోషించాడు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు తెలంగాణ జాగృతి అధ్యక్షునిగా చేసి తెలంగాణ సంస్కృతిని ప్రతిభింబించేలా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటూ తన పాత్రను పోషిచారు. ఆ క్రమంలో కేసీఆర్ కుటుంబ పాలన నచ్చక టీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.కోవిడ్ సమయంలో సేవలు ఆపద్బాంధవునిలాగా ప్రజలకు సేవలందించారు.చిన్నగూడూరు మండల ఏర్పాటుతో పాటు మండల అభివృద్ధి కోసం అనేక ప్రయత్నాలు చేశారు.ప్రజాసేవ చేస్తా అవకాశం ఇవ్వండని,రానున్న స్థానిక ఎన్నికల్లో దోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ సహకారంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామంటున్న కమలాకర్ మనోగతం 'ప్రభాతవార్త'తో తెలిపిన వైనం.

# గిరిజనుల ఎంపిటీసి తొలగించమే ప్రభుత్వ లక్ష్యమా..?

నెల్లికుదురు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలో ఉన్నటువంటి ఎంపిటీసిల్లో గిరిజనులకు ఉన్న ఏకైక ఎంపిటీసి మండలంలోని రత్తిరాంతండా ఎంపిటీసి,ఈ ఎంపిటీసి కూడ లేకుండా చేసి గిరిజనులకు అన్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా అని పార్టీలకతీతంగా పలువురు గిరిజన నాయకులు గుగులోతు మదన్‌లాల్,బిక్కునాయక్,సురేష్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఈ మేరకు స్దానిక ఎంపిడిఓ కార్యాలయంలో రత్తిరాంతండ ఎంపిటీసిని ఎట్టిపరిస్దితుల్లో తొలగించొద్దని కోరుతూ వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా పలువురు గిరిజన నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ....ఎంపిటీసి వ్యవస్ద ఏర్పాటు చేసినప్పటినుండి రత్తిరాం తండ ఎంపిటీసి స్దానం ఉన్నప్పటికి,నేడు రత్తిరాంతండా ఎంపిటీసి వ్యవస్దను తొలగించి పక్క గ్రామం కాచికల్‌లో కలుపడం దారుణమన్నారు.ఎట్టిపరిస్దితిల్లో గిరిజన ఎంపిటీసి స్దానాన్ని వదులుకునేది లేదని,స్దానిక ఎమ్మెల్యే,ఎంపి గిరిజనులే ఐనందున మరోసారి పునరాలోచించి రత్తిరాం తండా ఎంపిటీసి యదావిధిగా కొనసాగించాలని,లేనిచో న్యాయస్దానం మెట్టెక్కడానికైన వెనుకాడేది లేదని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

# మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నెల్లికుదురు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



తెలంగాణపై కేంద్రప్రభుత్వం చూపుతున్న వివక్షతకు నీరసిస్తూ మండల కాంగ్రేస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో ధర్నా నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల యూత్ అద్యక్షులు మద్ది రాజేష్‌లు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 8మంది బిజేపి ఎంపిలు,ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో సున్నా మిగిల్చిరన్నారు.తెలంగాణకు నిధులు ఇవ్వకుండా ఎన్‌డిఏ కూటమి పాలిత రాష్ట్రాల్లో అధిక నిధులు ఇవ్వడం సరికాదన్నారు. మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్,సీనియర్ నాయకులు దాసరి ప్రకాష్,మాదరి ప్రశాంత్,ఓబిసి అధ్యక్షులు ఆకుల నర్సయ్య,పెరుమాండ్ల సమరం,దొంతుల శ్రీకాంత్,గడ్డమీది వేణు,కన్నయ్య,గుగులోతు శ్రీను,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 3



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాలలోని సరస్వతి దేవి విగ్రహానికి బ్రాహ్మణోత్తములచే విశేష పూజలు సోమవారం నిర్వహించారు అనంతరం 199394 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థులు దాదాపు ఆరు సంవత్సరాలుగా తమ స్వంత ఖర్చులతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, స్టడీ మెటీరియల్స్ అందజేస్తున్నారు ప్రస్తుతం ఈ విద్యా సంవత్సరం 49 మంది విద్యార్థులకు అందజేశారు అలాగే పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్ తో పాటు పాటు నగదు పురస్కారం అందజేస్తామని విద్యార్థులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి మహేందర్ రెడ్డి,పోతుల ప్రేమ్ చందర్,అనుమాండ్ల యాకుబ్ రెడ్డి,కొలిపాక నారాయణ,ఎండీ అమీర్,పెద్దురి రమేష్,సామల వెంకన్న,బైసా ఉపేందర్,నాగేంద్ర చారి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలిన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

ప్రభాతవార్త నరసింహుల పేట

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్షయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జింకల రమేష్ అన్నారు సోమవారం మండలంలోని పడమరగూడెం శివారు బస్సురామ్ తండ కు చెందిన భానోత్ సీత తమ ఆరోగ్య సంక్షేమం కోసం సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోవడంతో వారి ఆరోగ్య సంక్షేమం కోసం 60 వేల రూపాయల చెక్కును బాధ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమ కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర సతీష్ చల్ల మధు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్గీయ భూక్య లక్ష్మికి నాయకులు నివాళ్ళు

నెల్లికుదురు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మహాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రు నాయక్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందటంతో మహాబాద్ మండలం నేరెడ శివారు కాకులబోడు తండాలోని వారి స్వగృహంలో స్వర్గీయ భూక్య లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి మండలానికి చెందిన నాయకులు ఘన నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మేఖల వీరన్నతో కలిసి మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,కిసాన్‌కాంగ్రేస్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య,తొర్రూరు ఏఎంసి మాజీ వైస్ చైర్మెన్ జిలుకర యాలాద్రీ,కాంగ్రేస్ పార్టీ నాయకులు సుందర్‌నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూములకు పట్టాలు ఇవ్వాలి

### నారాయణపురం రైతుల ఆందోళన

కేసముద్రం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

కేసముద్రం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు నిరసన వ్యక్తం చేశారు.మరి కొంతమంది రైతులు పురుగుల మందు డబ్బాతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళన చేపట్టారు.ఆత్మహత్య శరణ్యం అంటూ లబోదిబో అంటూ బోరున ఏడ్చారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఖిమా పట్టా భూములకు పట్టాలు ఇవ్వండి ఖిఅని అధికారులకు మొరపెట్టుకున్నారు. గత ఈఏడేళ్ల నుంచి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నామని ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ అందట్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే నారాయణపురం గ్రామం గతంలో నెల్లికుదురు మండలం చిన్న ముప్పారం రెవిన్యూ గ్రామంలో ఉంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో నూతన రెవెన్యూ గ్రామంగా 2018లో రెవిన్యూ గ్రామం ఏర్పడినప్పుడు 43 సర్వే నెంబర్లతో 1827 ఎకరాల భూమి ఉండగా అందులో 222 ఎకరాలకు మాత్రమే పట్టా భూమిగా పరిగణించారు. మిగతా 1605 ఎకరాల భూమి రిజర్వు ఫారెస్ట్ గా పేర్కొంటూ రైతుల పట్టాలను రద్దు చేశారు. ఈ నేపథ్యంలో పలుమార్లు అధికారుల చుట్టూ తిరగడంతో ఫిబ్రవరి 9 2021న అటవీశాఖ క్లియరెన్స్ ఇచ్చారు. అనంతరం 2021 జూన్ లో మరియు 2021 ఆగస్టులో ఎంజాయ్ మెంట్ సర్వేను నిర్వహించారు. 2022న ధరణిలో మా గ్రామాన్ని చేర్చాలని నిరవధిక రిలే నిరాహార దీక్షలు రైతులు చేపట్టమని , మిగిలిన సుమారు 1000 ఎకరాల్లోని 700 మంది రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం పట్టాదార్ పాస్ పుస్తకాలు రావాల్సి ఉందని ఇటీవలే నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తమ సమస్యను విన్నవించడంతో జీవో నెంబర్ 94 ద్వారా రైతు పేరు తండ్రి పేరు అడవిగా నమోదైన దానిని తొలగించారని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో నారాయణపురం గ్రామ భూ సమస్య గురించి ప్రస్తావించారని, ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్ ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం అంతర్యం ఏమిటని డిమాండ్ చేశారు.మరి కొన్ని సర్వే నెంబర్లు ఎంజాయ్మెంట్ సర్వే చేయాల్సి ఉందని సర్వేలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గతంలో ఎంజాయ్ మెంట్ సర్వే చేసిన 1629 ఎకరాల్లో 700 ఎకరాలకు మాత్రమే పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని మిగతా 939 ఎకరాల్లో మరియు సర్వే చేయని 185 ఎకరాలు మొత్తం కలిపి 1124 ఎకరాల్లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాలేదని పేర్కొన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయడంలో జాప్యం వల్ల 12 సార్లు రైతుబంధు సుమారు 15 కోట్లు నష్టపోయామని 2018 నుండి 50 మందికి రైతు భీమా,పీఎం కిసాన్ యోజన రుణమాఫీ తదితర ప్రభుత్వ పథకాలు దక్కకుండా తీవ్రంగా నష్టపోయామని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంలో 35 మంది రైతులకు చెందిన భూములు కోల్పోతుండగా పట్టాదార్ పాస్ పుస్తకాలు లేకపోవడంతో రైతులకు పరిహారం పొందేందుకు అవకాశం లేకుండా పోయిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని అన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని నెలల క్రితం జీవో ఇచ్చినా కూడా పాసుపుస్తకాలు అందించడంలో జాప్యం ఏమిటని అధికారులను డిమాండ్ చేశారు కలెక్టర్ రావాలి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. ..రైతులందరికీ పట్టాదార్ పాసుపుస్తకాలు అందజేస్తాం....

**తాసిల్దార్ తాల్లూరి దామోదర్...**

ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్ లో నారాయణపురం గ్రామానికి చెందిన రైతుల పేరు తండ్రి పేరు అడవిగా నమోదు కాబడిందని ఇటీవల కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో జీవో నెంబర్ 94 ద్వారా అడవిగా నమోదు కాపాడిన దానిని తొలగించడం జరిగిందని, ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారము అర్హులైన ప్రతి రైతుకు పట్టాదార్ పాసుపుస్తకాలు అందజేస్తాం.

**రైతుల ధర్నా విరమణ.....**

పట్టాదార్ పాస్ పుస్తకాలు గత ఏడేళ్లుగా మంజూరు కి నోచుకోలేదని తాసిల్దార్ కార్యాలయం ఎదుట నారాయణపురం గ్రామ రైతులు ధర్నా చేపట్టారు మరి కొంతమంది వాటర్ ట్యాంక్ ఎక్కి పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేపట్టారు ఈ మేరకు సంఘటన స్థలానికి ఎస్ఐ మురళీధర్ రాజ్ తహసిల్దార్ తా ల్లూరి దామోదర్ చేరుకొని రైతులందరికీ పాస్ పుస్తకాలు వస్తాయని నచ్చజెప్పడంతో ధర్నాను విరమించి,వాటర్ ట్యాంక్ నుండి కిందకు దిగారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రైతులు ధర్నా నిర్వహించారు.



## పోనుగొండ్లలో సిసి రోడ్డు పనులను ప్రారంభం

గంగారం ఫిబ్రవరి 03(ప్రభాతవార్త)

గంగారం మండలం లోని పోనుగొండ్ల గ్రామంలో ఉన్న పగిడిద్దరాజు దేవాలయం కు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి దానసరి అనసూయ సీతక్క






పగిడిద్ద రాజు దేవాలయం ప్రధాన రహదారికి 10లక్షల రూ,,నిధులను విడుదల చేసారు,ఈ పనులను , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు,జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాజీ జడ్పిటిసి,ఈసం రామ,మాజీ ఎంపిపి, సువర్ణపక సరోజన జగ్గారావు,మాజీ వైస్ ఎంపిపి,మూడీగా వీరభద్ర పోతయ్య, లు సోమవారం పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనక పురుషోత్తం మండల కాంగ్రెస్ పార్టీ యుత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ ,మాజీ ఎంపీటీసీ పెనక సురేందర్ మాజీ సర్పంచ్ చెరుకుల సారలక్ష్మి కాంతారావు పెనక నరసింహారావు పెనక లక్ష్మీనర్సు సమ్మయ్య వెంకన్న సుధాకర్ రాహుల్ చెరుకుల ఆదినారాయణ కుంజ కిషోర్ శ్రావణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెనుక వంశీయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కులగణనలో తప్పుడు లెక్కలు

కేసముద్రం, ఫిబ్రవరి 3, ప్రభాతవా



ర్గకుల గణనలో నిమ్న కులాల జనాభాను తప్పుడు లెక్కలతో చూపించడం మహా తప్పిదమని ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు. కులగణనలో ప్రభుత్వం చూపిన లెక్కలు చూస్తే నిమ్న వర్గాలను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని తెలుస్తుందని శ్రీనివాస్ నాయక్ ఆరోపించారు. సరైన లెక్కలతో కుల గణన చేయాలని లేని పక్షంలో ఇప్పటికే నిమ్న కులాల ఉద్యమం నివురు గప్పిన నిప్పులా ఉందని ఇది తెలుసుకొని ప్రభుత్వాలు పనిచేయాలని శ్రీనివాస్ నాయక్ కోరారు.

## అంబేద్కర్ విగ్రహ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ఖానాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహ కమిటీని మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో జడ్పిఎస్ఎస్ పాఠశాల ఆవరణంలో నీరుడు ఉప్పలయ్య అధ్యక్షతన సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా గాడెపాక బాబు, ప్రధాన కార్యదర్శిగా జనగాం ప్రవీణ్‌కుమార్, కోశాధి కారిగా సమన్వయకర్తగా నీరుడు ఉప్పలయ్య, ఉపాధ్యక్షులుగా గాదరి మల్లయ్య, జాడి అచ్యుతం సహాయ కార్యదర్శిగా పరిశాల సురేష్, చేన్నూరి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా గాదరి యాకస్వామి, కార్యవర్గ సభ్యులు జాడి కిరణ్, ఎలుక రాజశేఖర్, జన్ను మధు, గద్దం రవి, జాడి వెంకటేష్, గోవిందు ు ం తో ష్ ల ను ు ఎన్నుకున్నారు. ఈ అవకాశం కల్పించిన నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.








## కార్మికులకు యూనిఫాం దుస్తులు ఇవ్వాలి

కేసముద్రం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

భారత ఆహార సంస్థ (ఎఫ్ సి ఐ) లో పనిచేస్తున్న హమాలీ, కూలి కార్మికులకు యూనిఫాం దుస్తులు ఇవ్వాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ కోరారు . సోమవారం మండల కేంద్రంలో ఎఫ్ సి ఐ హమాలి, కూలి కార్మికులకు లైసెన్సులు, యూనిఫాం దుస్తులు



ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ ఎఫ్ సి ఐ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల క్రితం నుండి ఎఫ్ సి ఐ లో కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసే సరుకులను సకాలంలో కాంటాలు నిర్వహించి ఎగుమతులు చేయడంలో కార్మికులు కీలక పాత్ర వహించారన్నారు. వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులకు మాదిరిగానే లైసెన్సు తో పాటు సంవత్సరానికి ఒకసారి రెండు జతల యూనిఫాం దుస్తులను గతంలో ఇచ్చారన్నారు. కానీ గత సంవత్సరం క్రితం నుంచి ఈ హమాలి, కూలి కార్మికులకు లైసెన్సులు ఇవ్వకుండా దీనితోపాటు యూనిఫాం దుస్తులు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించార న్నారు. కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కార్మికులకు లైసెన్స్ తో పాటు యూనిఫాం దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్డేబోయి నలక్ష్మీ నరసయ్య, రాజబోయిన శ్రీను, నరాల యాకయ్య, బానోత్ రాజు, మంచాల శ్రీను, కాసు సతీష్, ధర్మారపు నగేష్, గణేష్, బానోత్ రమేష్, తాటికాయల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు..వేయ్యి గొంతులు..

### ఫిబ్రవరి 7 న చలో హైదరాబాదు గోడ పత్రిక ఆవిష్కర ణ

గంగారం ఫిబ్రవరి 03 ప్రభాతవార్త

ర్గగంగారం మండలంలోని ఎమ్ ఆర్పీ ఎస్ మండల అధ్యక్షుడు మెంతినీ సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఇంఛార్జి తీగల ప్రేమ్ సాగర్ మాదిగ అధికార ప్రతినిది దార చిరంజీవి మాదిగ సీనియర్ నాయకులు మెంతినీ వెంకన్న మాదిగ లు కలిసి, లక్ష డప్పులు వెయ్యి గొంతులు ,ఫిబ్రవరి 07 చలో హైదరాబాదు అనే గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు ,ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ పద్మ శ్రీ అవార్డు గ్రహీత శ్రీ మంద కృష్ణమాదిగ గారు పిలుపులో భాగంగా ఫిబ్రవరి 7 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు గంగారం మండల లీలిశిలీ,అనుభంద సంఘాల నాయకులు మాదిగ మాదిగ ఉప కులాలు డప్పు కళాకారుల మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, కోశాదికారీ పెరకా కిరణ్ మాదిగ కార్యదర్శి పేరక ప్రసాద్ పెరక రమేష్ రామస్వామి ఎళ్ళక్క.తీగల ప్రిన్స్ జామువా బిట్టు తదితరులు పాల్గొన్నారు



# మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే





**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

పోలీసు ఉద్యోగం శారీరక శ్రమతో పాటు మానసిక ఒత్తిడితో కూడుకుందని దానిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. అనునిత్యం పోలీసు విధులలో నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడంతో పాటు, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లాలోని వివిధ శాఖలకు, యువతకు క్రికెట్ పోటీలను ఎస్పి కిరణ్ ఖరే, జిల్లా అటవీ శాఖ అధికారి ఎం . నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , సింగరేణి జీఎం పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ మైదానంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రత్నం ఆధ్వర్యంలో 4 బృందాలు పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేశారు. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి శాంతి కపోతాలను, బెలూన్లను గాలిలోకి వదిలి, జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు, పోలీసు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. క్రీడల ద్వారా ఐకమత్యం, టీమ్స్ స్పిరిట్, క్రమశిక్షణ అలవడుతాయని, ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వివిధ శాఖలు, ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో ఆడాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా క్రీడల నిర్వహణ జరుగుతుందని ఎస్పి తెలిపారు. మరో మూడు రోజులు ఈ క్రీడలు కొనసాగుతాయని అన్నారు. అనంతరం నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసు శాఖ క్రీడలు నిర్వహించడం సంతోషమని,

ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీలలోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. అనంతరం వాలీబాల్, క్రికెట్, క్రీడలను ఎస్పి, డిఎఫ్ ఓ , సబ్ కలెక్టర్, సింగరేణి జియం, అదనపు ఎస్పీలు ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి, చిట్యాల, మాహదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్, మల్లేష్ రామచంద్రరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, వివిధ శాఖల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ఫిబ్రవరి 3, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :**



ప్రజావాణి లో స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ , నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి లతో కలసి ప్రజ ల నుండి పాలన్ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు (103) రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధి త అధికారులను ఆదేశించారు.అందులో భూ సంబంధిత సమస్యల పై 34, కలెక్టరేట్ 16, డిఆర్డిఓ 4, జిడబ్ల్యూఎంసి 7, పోలీసు శాఖ7,ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పై న దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధి త జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అజంజాహి మిల్లు భూముల కబ్జాపై మావోయిస్టు పార్టీ కన్నెర్ర

మొదటిపేజీ తరువాయి

జిల్లాల డివిజన్ కార్యదర్శి వెంకటేష్ పేరుతో లేఖ విడుదల చేశారు.

**లేఖ లోని ప్రధానాంశాలు..**

వస్త్ర పరిశ్రమకు చెందిన భూములపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి. ప్రస్తుత స్థలంలో కార్మికుల భావన నిర్మించి ఇవ్వాలి. భూములపై పూర్తి హక్కు కార్మికులకు లేదా వారి కుటుంబాలకు దక్కేవరకు ప్రజలు వీరో చిత పోరాటాలు చేపట్టాలి. ప్రజలు పత్రికా మిత్రులు మేధావులు ప్రజాస్వామిక వాదులు కార్మికుల పోరాటాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని పిలుపు. వరంగల్ నగరంలో ఏడు దశాబ్దాల క్రితం అజామ్ జాహి వస్త్ర పరిశ్రమలు నిజాం కాలంలో స్థాపించారని ఈ పరిశ్రమలపై ఆధారపడి వేలాది మంది కార్మికులు జీవిస్తున్న తరుణంలో 1991లో నూతన ఆర్థిక విధానాల పేరుతో ప్రభుత్వాలు వస్త్ర పరిశ్రమను ఒక పథకం ప్రకారం నిర్లక్ష్యం చేస్తూ దివాలా తీసేలా చేశారని 451 మంది కార్మికులను బలవంతంగా విఆర్ఎస్ ఇచ్చి 2002లో మిల్లును మూసి వేయించారని అప్పటినుండి కార్మికులు తిరిగి పరిశ్రమను స్థాపించాలని పోరాడుతూనే ఉన్నారు కార్మికుల పోరాటాన్ని పెడచెవిన పెట్టి 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం కుడా సంస్థకు 117 ఎకరాల 20 గుంటలు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ కు 65 ఎకరాలు ,రాంకీ హండ్లూమ్ కార్పొరేషన్ సంస్థకు 30 ఎకరాలు కట్టబెట్టారని తెలిపారు. ఆ సంస్థలు కార్మికుల ప్రయోజనం కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడంతో కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని వస్త్ర పరిశ్రమకు సంబంధించిన 226 ఇక్కడ భూమిపై న్యాయబద్ధంగా కార్మికులకు హక్కు ఉండాలని ఏళ్ల తరబడి ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఆ భూమిని కార్మికులకు ఇవ్వకుండా కార్పొరేషన్ సంస్థలకు వేలం వేశారని కార్పొరేషన్ సంస్థలకు అమ్మగా మిగిలిన భూములను దోపిడీ వర్గాలు రాజకీయ నాయకులు తమ మంది మార్బలంతో వ్యాపార ప్రయోజనాల కోసం కొద్దిమంది కార్మిక నాయకుల మద్దతుతో ప్రముఖ వస్త్ర వ్యాపారి ఓం నమశ్శివాయ, కొట్టేముక్కల నరేందర్ లాంటి కబ్జాదారులు సంబంధిత భూములను కబ్జా చేశారని కబ్జా పెట్టిన భూములలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టి వాటిని అమ్ముకొని కోట్లు సంపాదిస్తున్నారని మిల్లు కార్మికులంతా రక్తాన్ని చెమటగా మార్చి పైసా పైసా కూడబెట్టుకుని వారి కష్టసుఖాలలో ఉపయోగపడుతుందనుకున్న భూమి పక్కదారి పట్టడంతో అందరూ హక్కుల కోసం పోరాడటానికి వెంకట్రామా థియేటర్ సమీపాన ఉన్న 12 గంటల భూమిని కొనుగోలు చేసి కార్మిక భవన నిర్మించుకున్నారని భూముల వ్యవహారం ఇంకా కోట్ల ఉన్నప్పటికీ దానికి సంబంధించిన నియమాలను పట్టించుకోకుండా హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వరంగల్ కు చెందిన సుద్దాల నాగరాజులు తప్పుడు పుత్రాల సృష్టించి ఓం నమశ్శివాయకు అక్రమంగా అమ్ముకున్నారని వారి అండతో ఓం నమశివాయ అనే వస్త్ర వ్యాపారి కార్మికుల కార్యాలయాన్ని అన్యాయంగా కూల్చేశచేశాడని గతంలో నరేందర్ ఓం నమశివాయ కార్మికుల భవనాన్ని భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేసినప్పుడు చిక్కుడు ప్రభాకర్ కార్మికుల తరఫున కోర్టులో కేసు వేసి భవనాన్ని భూములలో జోక్యం చేసుకునే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బోర్డు పెట్టించాడని అజం జాహీ మిల్లును తెరిపించాలని కార్మికుల పక్షాన నిలిచి కార్మిక ఉద్యమాలను నాయకత్వం వహించిన చిక్కుడు ప్రభాకర్ కార్మికులను మోసం చేసి దోపిడీ వర్గాల పక్షాన నిలబడుతున్నాడని కార్మిక భవనంతో పాటు విలువైన భూములు అన్ని కార్మికులకే చెందాలని డిమాండ్ చేశారు.

# నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించాలి

### జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నులిపురుగుల సంక్రమణ, నిర్మూలనపట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు విస్తృతస్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం,జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమ నిర్వహణపై జిల్లాస్థాయి అధికారులతో టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 10న మొదటి దశ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంవత్సరంలో ఆరునెలలకోసారి రెండుసార్లు ఈ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈనెల 10న చేపట్టే కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రను అందిస్తామని, ఈమాత్ర నులిపురుగుల సంక్రమణను నియంత్రించుటలో సహాయపడుతుందని, జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఒక సంవత్సరం నుంచి 19ఏళ్ల వయసుగల పిల్లలందరికీ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి విద్యాసంస్థల్లో అత్యవసర ప్రతిస్పందన బృందం కింద ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నులిపురుగుల సంక్రమణ, నిర్మూలనపట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ప్రజలకు విస్తృతస్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. అలాగే సరిపడా ఔషధగుళికలు అందుబాటులో ఉండేలా సరిచూసుకోవాలన్నారు.మండలాలస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, సీడీపీఓలు, పంచాయతీ కార్యదర్శులచే సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని, అలాగే మున్సిపాలిటీలో సూపర్వైజర్‌లు, మెప్మా ఆర్పీలతో సంయుక్తంగా సమావేశాలను నిర్వహించి ఈ కార్యక్రమంపై తెలియజేయాలని వివరించారు.అదేవిధంగా ఫిబ్రవరి 10న అన్ని మండలాల్లోని పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారిని, మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించి, ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తు నవిజయవంతం చేయాలని తెలిపారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పీహెచ్సీ డాక్టర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమం కోసం నోడల్ ఉపాధ్యాయులను గుర్తించాలని, పరిశుభ్రమైన తాగునీరు, గ్లాసులు, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. చేతుల పరిశుభ్రతపై విద్యార్థులు, చిన్నారులకు పోస్టర్‌ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దీనిపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, అందుకు తగిన కార్యాచరణను రూపొందించాలని సూచించారు. అలాగే ఈనెల 10న చేపట్టే కార్యక్రమంలో ఎవరైనా ఈ మాత్రలు వేసుకోని వారు ఉంటే 17వ తేదిన మాప్ అప్ రోజుగా నిర్వహించి, ఈనులి పురుగుల నిర్మూలన మాత్రలను అందజేస్తామని తెలిపారు.అనంతరం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన పోస్టర్లను అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, పీఓ సీహెచ్ఐ స్వర్ణకుమారి, పీఓ ఎన్టీఈపీ భాస్కర్, డా. శ్యాంకుమార్, ఆర్బీఎస్కె నోడల్ అధికారి శ్రీవాణి, సీహెచ్ఓ జైపాల్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

పరకాల ఫిబ్రవరి 3 (ప్రభాత వార్త )

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణిస్తే జీవితంలో అనతి కాలంలోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత నెల 26న నిర్వహించిన క్రీడలకు బహుమతులు అందజేశారు. అనంతరం




పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ శరీర దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే వారి జీవితంలో నాయకత్వ లక్షణాలతో పాటు అనతికారంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఆస్కారం ఉంటుందన్నారు.క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చిన్నతనం నుంచే గెలుపు ఓటములను అలవర్చుకుంటే జీవితంలో ఎలాంటి ఒడిదుడుకులు వచ్చినా తట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం కలిగి ఉన్నారని వారిని గుర్తించి శిక్షణ ఇస్తే అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారని ఉపాధ్యాయులు, పీఈటీలు విద్యార్థులు ఏ క్రీడలో రాణించ గలరో వారికి ఆ క్రీడల్లో మంచి శిక్షణ ఇవ్వాలని అందుకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నామాని సాంబయ్య,ప్రధానోపాధ్యా యుడు మహ్మద్ గౌస్, సి.హెచ్ మధు,యస్.జి.యఫ్ కన్వీనర్ సంది కవిత, పీఈటీ శ్యామ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షులను సన్మానించిన బిజెపి శ్రేణులు

పరకాల ఫిబ్రవరి 3 (ప్రభాత వార్త )

భారతీయ జనతా పార్టీ హన్మకొండ, వరంగల్ జిల్లా ల నూతనంగా నియమితులైన అధ్యక్షు లు కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా




అధ్యక్షులు గంట రవిలను బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. సోమవారం బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ లో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, మాజీ కౌన్సిలర్లు ఆర్ పి జయంత్ లాల్, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, బిజెపి నాయకులు మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, కుక్కల విజయ్ కుమార్, సంఘ పురుషోత్తం బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, ఆర్ పి సంగీత తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

పరకాల ఫిబ్రవరి 3 (ప్రభాత వార్త )

పరకాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకల భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలు వేసిన అనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, డాక్టర్ నాగ బండి విద్యాసాగర్ , పూజారి రాజయ్య చందుపట్ల సుదర్శన్ రెడ్డి, కాచం గురు ప్రసాద్ పూర్వ విద్యార్థులు కలిసి వాటర్ రిఫ్రిజిరేటర్ ను బహుకరించారు. అనంతరం పాఠశాల ప్రధానాచార్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల దీనస్థితి, మా తరపున కొట్లాడండి

**వినయ్ భాస్కర్ తో గోడు వెళ్లబోసుకున్న దివ్యాంగుడు శ్రీధర్ రావు**

ఫిబ్రవరి 3, ప్రభాతవార్త బాలసముద్రం :

దివ్యాంగులు దీనస్థితిలో ఉన్నారని, మా తరపున కొట్లాడండని దివ్యాంగుడు శ్రీధర్ రావు మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తో గోడు వెళ్లబోసుకున్నారు.



50 డివిజన్ జులైవాడలో ప్రైవేట్ కార్యక్రమం నిమిత్తం వెళ్లి వస్తున్న ఆయన్ను కలిసి సమస్యలను ఈ కరువు పెట్టాడు. కాంగ్రెస్ ఆరువేల పెన్షన్ ఇవ్వడంలేదని, నాడు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన పెన్షన్లు తప్ప, కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. సదరం సర్టిఫికెట్ల జారీ విషయంలోనూ జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశాడు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించేలా ఒత్తిడి తెచ్చే ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.

## తెలంగాణకు పార్లమెంట్ బడ్జెట్లో మొండి చేయి చూపిన మోడీ సర్కార్

రాయపర్తి ప్రభాతవార్త జనవరి 3

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకునిధుల కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలి తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింధీ కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాయపర్తి కాంగ్రెస్ పార్టీ,శ్రేణుల నిరసరాయపర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా ప్రాంగణంలో కేన్ద్రద పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో,తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తులను పెడ చెవినా పెట్టి,బడ్జెట్, కేటాయింపుల్లో తెలంగాణ రాష్టం పై వివక్షతను చూపినందుకు, సామూహిక నిరసన తెలుపుతూ, వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ,నిరసన వ్యక్తం చేసిన కార్యక్రమం ..రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందిఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని రాయపర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే నిధులు కేటాయించడం బిజెపి అధికార దాహాన్ని ప్రదర్శించడమైనాన్నీ,తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింది,తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్ర కేటాయింపుల్లో రాష్టానికి, మొండి చేయి చూపెట్టడం, మోడీ నియంతృత్వ పాలనకు నిదర్శనం అని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను, ప్రజలు ఎవరు నమ్మే యోచనలో లేరని, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారుఈ కార్యక్రమంలో, మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘల నాయకులు యూత్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

**ఫిబ్రవరి 5 న దేశ వ్యాపిత నిరసనను జయప్రదం చేయండి**

**ఆర్టీసీ కార్మికులు ఆరోజు నిరసన బ్యాడ్జెస్ ధరించి విధులకు హాజరు అవ్వాలి**

**ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఎస్ డబ్ల్యు ల ఉమ్మడి పిలుపు**

ఫిబ్రవరి 3, ప్రభాతవార్త బాలసముద్రం :

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5 న దేశ వ్యాపిత నిరసన దినం పాటించాలని జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్ కె ఎం )లు ఇచ్చిన పిలుపు పై ఆర్టీసీ లో కూడా నిరసన దినం పాటించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ లు ఉమ్మడిగా నిర్ణయించాయి అని స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఫిబ్రవరి 5న ఆర్టీసీ కార్మికులందరూ నిరసన బ్యాడ్జెస్ ధరించి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను



త్రిప్పుకొడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆర్టీసీ కార్మికులు నిరసన తెలపాలని ఒక ప్రకటనలో కోరారు. అన్ని డిపోలలో ను ఎస్ డబ్ల్యు ( ఐ ఎన్ టి యు సి ) తో సమన్వయం చేసుకొని ఆరోజు బ్యాడ్జెస్ పెట్టాలి, అన్ని కమిటీలు, నాయకులు ఫిబ్రవరి 5 న కార్యక్రమం లో ఉండాలి అని అన్నారు. ఒక్క కార్యకర్త ఉన్న చోట కూడా ఇది అమలు జరిగేలా అందరు కృషి చేసి నిరసన తెలపాలని అన్నారు.

## ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల నాయకులు

రాయపర్తి ప్రభాతవార్త జనవరి 3

రాయపర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశ్విని ఝాన్సీ రెడ్డి గారి జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా మరియు వైభవంగా నిర్వహించారు..ఈ వేడుకలకు పార్టీ నాయకులు, యువనాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే గారికి నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు, విద్యాభివృద్ధి కోసం సహాయంగా నిలిచారు..ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శ్రీమతి యశ్విని ఝాన్సీ రెడ్డి గారు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలో రాయపర్తి మండల అభివృద్ధి వేగంగా సాగుతోందిఅని అన్నారు. మహిళా శక్తికరణ, విద్య, ఆరోగ్య సంరక్షణలో వారు తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో ప్రశంసనీయం అని పేర్కొన్నారు..ఈరోజు విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందించడం ద్వారా వారి చదువుకు కొంత ప్రోత్సాహం అందించగలిగాం. ఇది ఎమ్మెల్యే గారి స్ఫూర్తితో తీసుకున్న నిర్ణయం" అని వివరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశ్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ.. నా జన్మదినాన్ని ఇలా సేవా కార్యక్రమాలతో జరిపిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని అన్నారు.విద్యార్థుల భవిష్యత్ మెరుగుపడేందుకు నా వంతు సహాయంగా నిలవాలన్న సంకల్పం నాలో ఉంది. విద్యాభివృద్ధికి ఇంకా ఎన్నో ప్రణాళికలు అమలు చేయనున్నాం" అని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తాను. మీ మద్దతుతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు జరగబోతున్నాయి" అని అన్నారు..ఎమ్మెల్యే గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు..ఈ వేడుకల్లో ప్రముఖ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని వేడుకలను మరింత ప్రత్యేకంగా జరిపారు. స్వీట్లు పంపిణీ చేసి, ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలిపారు..ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాం..



## పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు.

**శాయంపేట, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):**
మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ కార్యదర్శి పై హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ సెల్ లో మైలారం గ్రామానికి చెందిన వల్లెబోయిన సారయ్య ఫిర్యాదు



చేశారు. గత రెండేళ్లుగా సారయ్య కుమారుడు పూర్ణచందర్ అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితం అయ్యాడు. అయితే గ్రామ పంచాయతీ కార్యదర్శి గత నెల పెన్షన్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైలారం గ్రామానికి చెందిన సుమారు 20 మంది వృద్ధులకు పెన్షన్ ఇవ్వకుండా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ లో గ్రామపంచాయతీ కార్యదర్శిని తొలగించాలని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న కొర్ర రాజారం.

**శాయంపేట, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):**
శాయంపేట మండలం పత్తిపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి కొర్ర



రాజారం విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి ఉత్తమ సేవలు అందించినందుకు గాను, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మరిన్ని సేవలు గ్రామపంచాయతీకి అందిస్తానని వెల్లడించారు.

## వాగ్దేవిలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆరు రోజుల వర్క్ షాప్

**ఐనవోలు,ఫిబ్రవరి3,(ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ పరిధి ఖిలా వరం గల్ మండలం బొల్లికుంట వాగ్దేవి కా లేజీ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ లో వర్క్షా అండ్ ఇండస్ట్రీ లెక్చర్ సీరీస్ ఆన్ సస్టైనేబుల్ కన్స్ట్రక్షన్ మెటీరియ ల్స్




అండ్ ప్రాక్టీసెస్ పై ఈ నెల 3 7 వరకు (ఒక వారం) జరుగు వర్క్ షాప్ ప్రారంభమైంది.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మిషన్ భగీ రథ క్వాలిటీ కంట్రోల్ సూపరిండెం టింగ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి హాజ రై కార్యక్రమాన్ని ప్రారంభించారు. దినిలో 8 కన్స్ట్రక్షన్ మెటీరియల్స్ కంపెనీల టెక్నికల్ ఇంజనీర్స్ పాల్గొ ని సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సివిల్ ఇంజనీరింగ్ ప్రాముఖ్యత, కన్స్ట్రక్షన్, మెటీరియల్స్ వాడకం, రీసైక్లింగ్ గురుంచి బోధించడం జరిగింది.ఈ ప్రారంభ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ డా దేవేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ డా.తి రుపతి రావు, హెచ్ఓడి డా.దినేష్ కుమార్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ స య్యద్ రియాజ్ మీర్జా,పి.వినయ్, ఐసిఐ మేనేజింగ్ కమిటీ మెంబెర్స్ చైర్మన్ ఇంజనీర్ బి.లక్ష్మణ్, ఇంజి నీర్ పవన కృష్ణ, విద్యార్థులు, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వాకర్ కు సన్మానం

**పరకాల ఫిబ్రవరి 3 (ప్రభాత వార్త )**
ఉత్తమ వాకర్ మడికొండ సదానందం ను ఘనంగా సన్మానించారు. సోమవారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పతాంజలి వాకర్స్ అసోసియేషన్ గౌరవఅధ్యక్షుడు కట్కూరి



కుమార్ ఫీల్డ్ ను బహుకరించి సన్మానించారు. జనవరి 2025 నెలలో 31 రోజులు వాకింగ్ లో పాల్గొని బహుమతి గెలుపొందిన సదానందంను తోటి వాకర్ సభ్యులు అభినందించారు. అనంతరం కట్కూరి కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు నిత్యం వ్యాయామాలు, నడక సాగించాలని సూచించారు. ఫిట్నెస్ వల్లే ఉల్లాసంగా ఉంటామని మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండి ఎక్కువ కాలం మనుగడ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పతాంజలి వాకర్ అధ్యక్షుడు బాల్నే వేణు, కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షుడు రాజు, పూర్ణచందర్, బాసని రాజు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ,వరంగల్, కాజీపేట ఏరియా ప్రజలకి విజ్ఞప్తి

### అభివృద్ధి పనుల్లో భాగంగా అలంకార్ జంక్షన్ నుండి ట్రాఫిక్ మళ్లింపు

### ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ

**వరంగల్ క్రైమ్, (ప్రభాత వార్త**
అభివృద్ధి పనుల లో భాగంగా హన్మకొండ లోని అలంకార్ సెంటర్ కి దగ్గర్లో ములుగు శ్రీ రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే దారిలో డ్రైనేజీ వాటర్ పోవడం కోసం మెయిన్ రోడ్ పై డ్రైన్ నిర్మించవలసి



వస్తుందని దీనివల్ల ట్రాఫిక్ మళ్లింపు చేపడుతున్నామని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ తెలిపారు. రెండు వైపులా వచ్చే, వెళ్లే వాహనాలను ఒక వైపు నుంచి వెళ్లే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున ఫిబ్రవరి 4వ తేదీ నుండి లారీలు, ఆర్టీసీ బస్సులు, రెడీమిక్స్ వాహనాలు, ట్రాక్టర్లు, మరియు ఇతర కమర్షియల్ వాహనాలను ములుగు శ్రీ రోడ్డు నుండి వేయి స్తంభాల గుడి మీదుగా అనుమతించబడవని కనుక ఇట్టి వాహనాలు అన్ని ములుగు శ్రీ రోడ్డు నుండి పెద్దమ్మగడ్డ నుండి రీగీ జంక్షన్ వైపు ప్రయాణించాలి. అలాగే హన్మకొండ బస్టాండ్ , నక్కలగుట్ట, కాజీపేట వైపు వెళ్ళవలసిన టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలి. మరియు వేయి స్తంభాలు గుడి నుండి అలంకార్ సెంటర్ వరకు, మరియు అలంకార్ సెంటర్ నుండి బాలాంజనేయస్వామి దేవాలయం వరకు రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదు. మరియు రిపేరింగ్ వాహనాలను రోడ్ పై రిపేర్ చేయరాదు. ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబడవు. కావున ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇతర రోడ్లలో ప్రయాణించి తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ వాహనదారులకు సూచించారు.

## ఘనంగా వసంత పంచమి దినోత్సవం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):**
ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో వసంత పంచమి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున ప్రజా గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు జరిపి అనంతరం వేద పండితులు మంత్ర ఉచ్చరణతో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అక్షరాభ్యాసం పొందే విద్యార్థులకు కావలసిన పలక బలపం ప్రజా గ్రంథాలయ నిర్వహణ కమిటీ అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గొల్లపల్లి లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కోడూరి సరోజన మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు ప్రమోద్ రెడ్డి కాసవని భగత్ సింగ్ ఏదులాపురం తిరుపతి తాళ్ల వీరేశం శంకర్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకి మంత్రి పొంగులేటి శుభవార్త

**వరంగల్ ప్రతినిధి, (ప్రభాత వార్త**
తెలంగాణలోని అర్హులైన ప్రతీ జర్నలిస్టుకి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని అన్నారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని.. అయినప్పటికీ ఏదో విధంగా అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని మంత్రి భరోసానిచ్చారు.

## నేడు ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం

**నర్సంపేట, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త**
నేడు పట్టణ పరిధిలోని మాదన్నపేట గ్రామంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర



కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ వివిధ జిల్లాల నుండి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ క్షేత్రస్థాయి నుండి నిర్మాణం, ప్రజా ఉద్యమాల కార్యచరణ, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు.

## పోటీల్లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

**నర్సంపేట, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త**
బ్రెయిడ్ డి అకాడమి, హర్ష అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్, చెస్ కాంపిటీషన్స్ పోటీలలో గీతాంజలి డీజీ, ప్రైమరి స్కూల్ నర్సంపేట విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్



సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ చెస్ కాంపిటీషన్, డ్రాయింగ్ కాంపిటీషన్లలో మొదటి బహుమతిని సిహెచ్ దేవాన్స్, గీతాంజలి డీజీ ప్రైమరి స్కూల్ నుండి సిరి పాటిల్, పి.అభిరామ్ గ్రాండ్ చాపియన్ ఇన్ విజువల్, లిజనింగ్ ఈ.సాయికృతి, బెస్ట్ స్టూడెంట్ ఇన్ విజువలైజేషన్ ఎస్.డి.ఆర్యా అంజుమ్, జీ.ధ్రువాన్స్, ఛాంపియన్ ఇన్ లిజనింగ్ ఎస్.కే.మదినాలు బహుమతులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుబ్బారావు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి ఉత్తమ భవిష్యత్తును కైవసం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విమల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**నెక్కొండ, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త**
ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, మండల తహసీల్దార్ రాజ్కుమార్లు అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో ఆదివారం కలెక్టర్పర్యటించి గురుకుల పాఠశాలను పరిశీలించి షోకాజు నోటీసులు జారీ చేయగా మండల ఉన్నతాధికారులు సోమవారం ప్రభుత్వ గురుకులాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్కుమార్, ఎంఈవో రత్నమాలలు పాల్గొన్నారు.

## బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా వసంతపంచమి వేడుకలు

నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

పట్టణంలోని బాలాజీ విద్యా సంస్థల్లో ఒకటైన ఇంటిగ్రేటెడ్ టీచింగ్



పాఠశాల, అక్షర పాఠశాలల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి- డా.వనజలు పాల్గొని విద్యార్థులచే అక్షరభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడిని కలిసిన బిజెపి నాయకులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా గంట రవికుమార్‌ను మండల బిజెపి నాయకులు సోమవారం కలిశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడిగా రవికుమార్ మరోసారి



ఎన్నికైన నేపథ్యంలో స్థానిక నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపైన జిల్లా అధ్యక్షుడితో వారు మాట్లాడారు. కలిసిన వారిలో సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, బూతు అధ్యక్షులు కోరె రాకేష్, ఖాదర్‌పేట బూత్ అధ్యక్షులు తిరుమల మహేందర్, నాయకులు మామిడాల రమేష్, దామెరుప్పుల శ్రీను తదితరులు ఉన్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

తాటిచెట్టుపై నుండి పడి గీతా కార్మికుడు గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన మండ నరేందర్ వృత్తిరిత్యా ఉదయాన్నే తాడిచెట్టు ఎక్కడానికి వనంలోకి వెళ్లాడన్నారు. చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి మోకుజారి కింద పొలంలో పడ్డాడన్నారు. గాయాలైన బాధితున్ని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరళించారు.

-పరామర్శించిన నాయకులు....

ప్రమాదంలో గాయపడ్డ బాధితున్ని గౌడ సంఘం నాయకులు పరామర్శించారు. ఈ మేరకు ఆసుపత్రకి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదబెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, నెక్కొండ మండలం మోకుదెబ్బ అధ్యక్షులు లింగాల వెంకటన్నగౌడ్, బీరబోయిన శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రశాంత్‌గౌడ్, దూపాటి ప్రకాష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బీరబోయిన గోపిగౌడ్, మండల యాకయ్యగౌడ్, కలాం ఫౌండేషన్ అధ్యక్షులు బాషమియా, మండ యాకయ్యగౌడ్ పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 56 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

### -బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి

నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జరిపిన బీసీ కుల గణన సర్వేలో తేలిన 56.75 శాతం ప్రకారమే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాలులో ఓదెల రవి అధ్యఓతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల హామి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం



రిజర్వేషన్లు కల్పించాలని, చాలా మంది బీసీ నేతలు, సంఘాలు అంటున్నాయని కానీ బీసీ కులగణన చేసిన తర్వాత అధికార యంత్రాంగం సర్వే నివేదిక మంత్రి వర్గం ఉపసంఘానికి ఇచ్చిన త్వరలో అందులో 56.75 శాతం లెక్క తేలినట్టు ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసిన త్వరలో కూడా 42 రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. ఒక్క స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు, రాష్ట్ర విద్యా, ఉపాధి రంగాల్లో కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 56.75 రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ఎంపిపి, జిల్లా పరిషత్ చైర్మన్‌లు, మున్సిపల్ కౌన్సిలర్, కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్ పదవులకు కూడా ఈ దామషా ప్రకారమే రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా బీసీ కుల గణన ప్రకారం సకల రంగాల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయడానికి వెంటనే కుల జనగణన చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వులను ఇప్పించాలని, త్వరలో పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి బిల్లు ఆమోదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు చీకటి ప్రకాష్, మండల కో కన్వీనర్, మేడిపల్లి రాజుగౌడ్, మండల కమిటీ సభ్యులు కోల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ పీహెచ్ సీ ని సందర్శించిన పీఆర్సీ బృందం...

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,అన్నారంలోని ఉప కేంద్రాన్ని సోమవారం గాంధీగ్రామ్,తమిళనాడుకు చెందిన (శిళిది )పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ టీం సందర్శించారు. ఆసుపత్రిలోని రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు గర్భిణీ స్త్రీలు,బాలింతలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తప్పనిసరిగా వైద్య సేవలను అందించాలని బీపీ, డయాబెటిక్.క్యాన్సర్. రోగులకు తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారికి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్శనలో పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ఎంఓహెచ్‌ఎఫ్ డబ్ల్యూ డా.వి. శరవనకుమార్ పిఓఎంసిహెచ్ డా.సన జావీరియా, ఎంఓపిహెచ్ సి డా.సల్మాన్, డిపిఓ ఎన్ హెచ్ ఎం టి .స్వామీ, సిహెచ్ఓ రాజు నాయక్ డా.మానస, సూపర్వైజర్స్ జుబేర్,స్నేహలత . ఏఎన్ఎం.విజయ. ఆశాలు పాల్గొన్నారు.

## కరాటే ఇంటర్నేషనల్‌లో ద్వితీయ స్థానంలో దీక్షిత్

నెక్కొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ముంబైలో ఓపెన్ కేటగరి 30వ ఛాంపియన్షిప్‌లో కరాటే పోటీలలో ఇంటర్నేషనల్ ద్వితీయ ర్యాంకు సాధించిన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట్లకు చెందిన వేములపల్లి దీక్షిత్ వేములపల్లి దీక్షిత్ గౌతమ్‌కి విద్యానికేతన్‌లో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి, స్వగ్రామం దీక్షకుంట్లకు చెందిన కరాటే మాస్టర్ వీరేందర్ శిక్షణలో నైపుణ్యం సాధించి వీరేందర్ ద్వారా ముంబైలో ఫిబ్రవరి 1 నుండి జరిగిన కరాటే పోటీలలో ఇంటర్నేషనల్ ద్వితీయ స్థానం పొందిన దీక్షిత్‌ను మండల ప్రజలు గ్రామ ప్రజలు పలు వర్గాలు అభినందించారు. దీక్షిత్‌ను మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేసు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, పిఎసిఎస్ నెక్కొండ చైర్మన్ మారం రాము, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, తాళ్లూరి నరసింహస్వామి, తోట కృష్ణ, దొడ్డ నగేష్, దొడ్డ విజయ్, గౌతమి విద్యానికేతన్ కరస్పాండెంట్ అనంతుల మురళి తదితరులు అభినందించారు.



## భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులుగా రమేష్



జనగామ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన పర్వ్-2024 ఎన్నికల నియమావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ జనగామ జిల్లా అధ్యక్షునిగా సౌడరమేష్‌ను నియమించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎస్.ప్రకాష్‌రెడ్డి సౌడరమేష్ నియామక ప్రకటన విడుదల చేశారు.

## భూ హక్కుల పరిరక్షణ కై కలెక్టర్ కు కంప్లైంట్ చేసిన బీసీ కాలనీ వాసులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రం బిసి కాలనీ చెందిన పద్మశాలి కమ్యూనిటీ సభ్యులు సోమవారం హన్మకొండ కలెక్టర్ ప్రావిణ్య ను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఎస్సీ కమ్యూనిటీకి చెందిన కొంత మంది వ్యక్తులు తమ భూములను ఆక్రమించారని ఆరోపించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేరుగా ఆమెను కలిసిన కమలాపూర్ బీసీ కాలనీకి చెందిన పద్మశాలి కులస్తులు కాలనీలో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, పద్మశాలి కులస్తులపై వేధింపులు, వారి ఆగడాలపై లిఖితపూర్వ ఫిర్యాదు తో పాటు కలెక్టర్ కు తమ గోడును వినిపించారు. మా జాగల్లో ఇల్లు కట్టుకోవాలన్న వారు తరచూ అడ్డుపడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి ఆగడాలు తట్టుకోలేక మీకు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. వెంటనే వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడంతో పాటు కబ్జా కు గురైన స్థలాలను సేకరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ పద్మశాలీల భూ కబ్జాల సమస్యకు అఖిలభారత హన్మకొండ పద్మశాలి జిల్లా కమిటీ అండగా నిలిచింది. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కబ్జా దారులపై చర్యలు తీసుకోకుంటే కమలాపూర్ లో పోరాటం చేస్తామని, నిరుపేద పద్మశాలి కులస్తులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని, చర్యలకు వెనుకాడిన యెడల పద్మశాలి కులస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మీడియా కో ఆర్డినేటర్ రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణుగోపాల్, గజ్వేల్ రవీందర్, వావిలాల మురళి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

కమలాపూర్, ప్రభాత వార్త:

ఈనెల 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఐదు మంది విద్యార్థులకు బహుమతులను స్పెషల్ ఆఫీసర్ అర్చన చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) విద్యార్థులకు బహుమతులుగా డిక్షనరీ లను, మెమొంటో లను అందజేశారు. ప్రథమ బహుమతిగా శ్రీజ, ద్వితీయ బహుమతిగా వర్షిత లకు శంకర్ నారాయణ డిక్షనరీలు, మొమెంటులను మరో ముగ్గురు కన్సోలేషన్ ప్రైజులుగా పూజ, అక్షయ, వైశాలి లకు హ్యాండి డిక్షనరీ మెమొంటోళ్లు అందించడం జరిగింది. అనంతరం వసంత పంచమి పురస్కరించుకుని కేజీబీవి విద్యాలయంలోని 325 విద్యార్థులందరికి ప్రతి విద్యార్థికి రెండు పెన్నుల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిలత, మహేశ్వరి, భాగ్యలక్ష్మి, రజని, శ్రావణి, ధనలక్ష్మి, విద్యాలయంలోని ఉపాధ్యాయునిలు అందరూ పాల్గొన్నారు.